నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 9-9-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 33 పేజీలు:6 వెల: రూ.1/-

నిత్యం వార్తల్లో ఉండేందుకే గవర్నర్ ప్రయత్నం : మంత్రి జగదీష్ రెడ్డి ఫైర్

సూర్యాపేట, సెప్టెంబర్ 8: గవర్నర్ తమిళిసై పై విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి మరో మారు ఫైర్ అయ్యారు. సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం గవర్నర్‌కు ఫ్యాషన్‌గా మారింది. ఇది సరైంది కాదు అన్నారు.

గవర్నర్ వాఖ్యలపై మంత్రి సూర్యాపేటలో మీడియా సమావేశంలో నిప్పులు చెరిగారు.

ఆమె నిత్యం వార్తల్లో ఉండేదుకు రాజ్ భవన్‌ను ఉపయోగించుకుని.. బీజేపీకి లబ్ది చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థలను గౌరవించడంలో కేసీఆర్ వంటి పరిణితి చెందిన నాయకుడు మరొకరు లేరని పేర్కొన్నారు.

గౌరవంగా రాజ్ భవన్ ను నడపాల్సిన గవర్నర్ రాజకీయాలు చేయడం వారి విజ్ఞత కే వదిలేస్తున్నాం. దేశంలో ప్రధాని, రాష్ట్రపతి తరహాలోనే తెలంగాణ రాష్ట్రంలో కూడా పాలన కొనసాగుతుందన్నారు.

ఈ జిల్లాల్లో భారీ వర్షాలు.. హెచ్చరించిన వాతావరణశాఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 8: రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

ఈ మేరకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, ఖైరతాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. 10న ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్లల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.జనగాం, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వానలు పడే అవకాశం ఉందని వివరించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ్టి ఉదయం వరకు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, జోగులాంబ గద్వాల, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. పలుచోట్ల మోస్తరు వర్షాపాతం నమోదైంది. అత్యధికంగా రంగారెడ్డి జిల్లా దండుమైలారంలో 13.4 సెంటీమీటర్లు, వికారాబాద్ జిల్లా దుద్యాలలో 12.1 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.

టీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడిగా కాసర్ల నాగేందర్ రెడ్డి నియామకం

ఆస్ట్రేలియా, సెప్టెంబర్ 8: టీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడిగా కాసర్ల నాగేందర్ రెడ్డిని మూడోసారి నియమిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, టీఆర్ఎస్ ఎన్నారై కో ఆర్డినేటర్ మహేష్ బిగాల నియామక పత్రాన్ని అందజేశారు. కాగా, 2016లో ఆస్ట్రేలియాలో టీఆర్ఎస్‌ని స్థాపించి మొదటి సారి అధ్యక్షుడిగా ఎన్నికైన నాగేందర్ రెడ్డి ..ఆస్ట్రేలియా వ్యాప్తంగా గులాబీ జెండాని ఎగరవేసి అత్యధిక సభ్యత్వ నమోదును చేయించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఖండాంతరాలలో చాటి చెప్పి పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేశారు. ప్రతిపక్షాల విమర్శలను తనదైన శైలిలో తిప్పి కొడుతూ అటు సోషల్ మీడియాలో ఇటు తెలంగాణ లో పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో భాగస్వాములవుతూ పార్టీ అధిష్ఠానం వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.పార్టీ కోర్ కమిటీలో డా. అనిల్ రావు చీటీ, రాజేష్ గిరి రాపోలు, సాయి రామ్ ఉప్పు, రవి శంకర్ దూపాటి, రవీందర్, రవి సాయల, రాకేష్ విశ్వామిత్ర, సన్నీ గౌడ్, సతీష్, ప్రవీణ్, సునిల్, జస్వంత్ , సంగీత, విక్రమ్, పరశురామ్, నరేష్ రెడ్డితో పాటు దాదాపు 150 మందితో భారీ కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా తన పై నమ్మకం ఉంచి మళ్లీ నియమించిన కవిత, మహేష్ బిగాలకు నాగేందర్ రెడ్డి, నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు





దళిత బంధు పథకం అమలుపై సమీక్షించిన మంత్రి తలసాని

హైదరాబాద్, సెప్టెంబర్ 8: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళిత బంధు పథకం దళితులు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో దళితబంధు పథకం అమలు తీరుపై హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్థికంగా అభివృద్ధిలో ఎంతో వెనుకబడిన దళితులను దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్కో కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాలలో 1476 మంది దరఖాస్తు చేసుకోగా.., 1462 మంది ఖాతాలలో 10 లక్షల రూపాయలు చొప్పున నిధులు జమ చేసినట్లు వివరించారు. వీరిలో 1200 మంది లబ్ధిదారులకు వారు కోరుకున్న యూనిట్లను అందజేశామన్నారు. మిగిలిన లబ్ధిదారులకు ఈ నెలాఖరు లోగా యూనిట్లను సంబంధిత ఎమ్మెల్యేల సహకారంతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

దళితబందు కింద ఎంపికై ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా మరింత చేయూతను అందించేందుకు ఉన్న అవకాశాలను గుర్తించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అర్హులైన దళితులు అందరికి దశల వారీగా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.

సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, ప్రభాకర్ రావు, స్టీఫెన్ సన్, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, సాయన్న, ముఠా గోపాల్, జాఫర్ హుస్సేన్, పాషా ఖాద్రి, కలెక్టర్ అమయ్ కుమార్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రమేష్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో తెలంగాణ పురోగమనం : మంత్రి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 8: తెలంగాణ అన్ని రంగాల్లో పురోగమిస్తున్నందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన బీసీ కులాల ఆత్మగౌరవ భవనాలు రిజిస్టర్ కులసంఘాల నేతలతో జరిగిన సమావేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వాల్మీకి సంఘం భవనాలకు అనుమతి పత్రాలను మంత్రులు నిరంజన్‌రెడ్డి, గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు బండ ప్రకాశ్, బసవరాజు సారయ్య, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అదనపు సంచాలకులు మల్లయ్య భట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తెలంగాణ చెందిన రైతులు 8.24లక్షలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతులు 37.5లక్షల మంది ఉన్నారని తెలిపారు. రైతుబంధు విషయంలో కొందరు అర్థం లేదని వాదన చేస్తున్నారని, రాష్ట్రంలో 1.50కోట్ల సాగు యోగ్యమైన భూమి ఉన్నదన్నారు.

ఇందులో 92.5శాతం భూమి ఐదెకరాల్లోపు రైతు చేతుల్లో ఉందని, సీఎం కేసీఆర్ దూరదృష్టితో ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్ పథకాలతో అత్యధికంగా లబ్ధి పొందుతున్నది సన్న, చిన్నకారు రైతులు, బడుగు బలహీన వర్గాల ప్రజలేనన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధితో తెలంగాణలో ఒక్కో సామాజికవర్గం క్రమంగా బలపడుతున్నదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎటువెళ్లినా పాడిపంటలు స్వాగతం పలుకుతున్నాయన్నారు. ప్రతి ఏటా ఉపాధి అవకాశాలు పెరుగుతూ వస్తున్నాయన్నారు. కేంద్రం కొత్త ఉద్యోగాలు సృష్టించడం వదిలేయడంతో పాటు ఖాళీగా ఉన్న 14.50 లక్షల ఉద్యోగాలను కూడా భర్తీ చేయడం లేదని ఆరోపించారు. ఫలితంగా నష్టపోతున్న వర్గాలపై సమాజంలో చర్చజరగాల్సిన అవసరం ఉదన్నారు.

మార్పులు వస్తున్నాయన్నారు.

మార్పును చూడలేనివారు, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రైతుబంధు అర్హులు 65లక్షల మంది ఉన్నారని, ఇందులో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు 8.54లక్షల మంది, ఎస్టీ సామాజిక వర్గానికి

బీసీల ఆత్మగౌరవ భవనాలకు వేల కోట్ల విలువైన స్థలం.. ఇది కేసీఆర్ గొప్పతనం: మంత్రి గంగుల

హైదరాబాద్, సెప్టెంబర్ 8: 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత చరిత్రలో ఎవ్వరూ చేయనివిధంగా బీసీలకు సీఎం కేసీఆర్ మేలు చేస్తున్నారని, దాదాపు రూ. ఎనిమిది వేల కోట్ల మార్కెట్ విలువ గల భూమిని బడుగు, బలహీన బీసీ వర్గాలకు కేటాయించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఏక సంఘంగా ఏర్పడ్డ 11 కుల సంఘాలకు హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల భవనంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సహచర మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డితో కలిసి పట్టాలు అందజేశారు. రజక, పద్మశాలీ, నాయీబ్రాహ్మణ, ముదిరాజ్, వాల్మీకి బోయ, గాండ్ల, బొందిలి, కచి, ఆరేకటిక, భూంజ్వా, సంచార జాతులవారు పట్టాలు అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, నేడు పట్టాలు పొందిన పదకొండు కులాలతో పాటు గతంలో 24 కులాలకు పట్టాలు అందజేశామని, వీరందరికీ నిధులు కూడా విడుదల చేస్తామని చెప్పారు. ఈ 35 కులాలు వచ్చే ఏడాదికల్లా గృహ ప్రవేశాలు నిర్వహించుకోవాలన్నారు. మిగతా సంఘాలను సైతం త్వరలోనే ఏకం చేస్తామన్నారు. వీటిలో కులం అవసరాలు తీరేలా.. భవిష్యత్ తరాలకు బంగారు బాట వేసేలా ఫంక్షన్ హాళ్లు, హాస్టళ్లు, వసతి సౌకర్యాలు, విద్యా కోచింగ్ కేంద్రాలు, ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కోకాపేట, ఉప్పల్ బగాయత్ లాంటి ప్రాంతాల్లో 41 కుల సంఘాలకు జనాభాపరంగా సీఎం కేసీఆర్ అత్యంత విలువైన వేల కోట్ల విలువ చేసే 87.3 ఎకరాల భూమి ఇచ్చారన్నారు. అలాగే, భవన నిర్మాణానికి సైతం రూ. 95 కోట్లను కేటాయించి, ఆత్మగౌరవం ఇనుమడించేలా భవనాలు కట్టుకునే అవకాశం ఏక కుల సంఘం ట్రస్టులకే కల్పించారన్నారు. వీటిలో కులానికి సంబంధించిన ప్రతీ వ్యక్తికి భాగస్వామ్యం ఉంటుందన్నారు.

సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు..: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

తొలిసారిగా బీసీలను ఏకం చేస్తున్న సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

ఆయన మనకాలపు మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. దేశంలోని బీసీ ముఖ్యమంత్రుల్లో ఎవరూ చేయని విధంగా నేడు రూ. 8వేల కోట్ల విలువైన స్థలాల్ని బీసీ ఆత్మగౌరవ భవనాల కొనం కేటాయించారని చెప్పారు. నేడు పట్టాలు తీసుకున్న ప్రతీ ఒక్క కులం తమ ఆత్మగౌరవం ప్రతిఫలించేలా భవనాల్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలకు గతంలో 19 గురుకులాలు ఉండగా, మరో 310 ఏర్పాటు చేశారన్నారు. వేల కోట్ల రూపాయలతో గొల్లకురుమలకు గొర్లు, ముదిరాజ్, గంగపుత్రులకు చేపపిల్లలతోపాటు ప్రతీ కులవృత్తికి వెన్నుదన్నుగా కేసీఆర్ సర్కార్ నిలుస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బండా ప్రకాశ్, బస్వరాజు సారయ్య, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

అందుకే తమిళిసైకి గౌరవం దక్కడం లేదు : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్ , సెప్టెంబర్ 8: గవర్నర్ తమిళిసై వ్యాఖ్యలపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించారు. తమిళి సై గవర్నర్ పదవికి తగ్గ విధంగా హూందాగా వ్యవహరించడంలో విఫలమవుతున్నారని, బీజేపీ కార్యకర్తలా ప్రవర్తించడం సరికాదని హితవు పలికారు.ఈ మేరకు వరంగల్ జిల్లా రాయపర్తిలో మంత్రి మీడియాతో మాట్లాడారు.గవర్నర్‌గా ఆమె చేష్టలు ప్రజలను బాధపెడుతున్నాయి. బీజేపీ కార్యకర్తలా వ్యవహరిస్తూ..బీజేపీ నాయకులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. గవర్నర్ వ్యవస్థను కించపరుస్తుండటం వల్లనే తమిళిసైకి తగిన గౌరవం దక్కడం లేదని ఆయన గుర్తు చేశారు.

తమిళిసైని తెలంగాణ ఆడపడుచులా చూసుకున్నాం. కానీ ఆమె బీజేపీ డైరెక్షన్ లో పని చేస్తున్నారని ఆరోపించారు. ఆమె మేడారం వచ్చే సమాచారం స్థానిక మంత్రులుగా కనీసం మాకు ఇవ్వలేదన్నారు.ప్రభుత్వ వైద్యశాలలపై గవర్నర్ ఉద్దేశపూర్వకంగానే మాట్లాడుతున్నారు. ప్రజలకు తెలంగాణలో ఇస్తున్నంత మెరుగైన వైద్యం దేశంలో ఎక్కడా లేదన్నారు. దయచేసి మీరు హూందాగా ప్రవర్తించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

బాలాపూర్ వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, సెప్టెంబర్ 8: నగరంలో ప్రఖ్యాతి చెందిన బాలాపూర్ వినాయకుడిని ఎమ్మెల్సీ కవిత దర్శించుకున్నారు. గణేశ్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కవితకు లడ్డూ ప్రసాదం అందజేశారు. ఆమెతోపాటు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకుడు కార్తిక్‌రెడ్డి పూజలో పాల్గొన్నారు.

అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. బాలాపూర్ గణేశుడిని తొలిసారిగా దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. వినాయక ఉత్సవాల్లో బాలాపూర్ లడ్డూపై ఉత్సాహం ఉంటుందని చెప్పారు. కమిటీగా ఏర్పడి గ్రామస్తులు ఎంతో వైభవంగా ఉత్సవం నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు రాకూడదని భగవంతుడిని కోరుకున్నానని చెప్పారు.

అక్టోబర్ 10నుంచి బడ్జెట్ కసరత్తు

హైదరాబాద్, సెప్టెంబర్ 8: 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ రూపకల్పనపై కేంద్ర ఆర్థికశాఖ కసరత్తును ప్రారంభించాడానికి సిద్ధమైంది. అక్టోబర్ 10 నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. అపెండిసిస్ 1-7లో కచ్చితంగా పొందుపరచాల్సిన వివరాలను ఆర్థిక సలహాదారులు నిర్దిష్ట విధానంలో నమోదు చేయాల్సి ఉంటుంది. డేటా హార్డ్ కాపీస్‌తోపాటు, పునపరిశీలన కోసం నిర్దేశిత ఫార్మాటల్లోనూ సమర్పించాలని ఆర్థికశాఖ ప్రకటన కోరింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టబోయే ఈ వార్షికబడ్జెట్ నరేంద్ర మోడీ 2.0 ప్రభుత్వానికి చిట్టచివరి పద్దు కానుంది.అన్ని విభాగాలకు అవసరమైన నిధులతోపాటు, ఆయాశాఖలకు సంబంధించిన రాబడి వ్యయాలను ప్రి బడ్జెట్ సమావేశాల్లో చర్చిస్తారు. వివిధ దశల్లో సాగే సంప్రదింపుల తర్వాత, 2023 జనవరి10న ఆర్థికశాఖ తుదిరూపు ఇస్తుంది. తాజా సమాచారం ప్రకారం 2023-24 వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న పార్లమెంట్ ముందు ప్రవేశపెట్టనున్నారు. కాగా, అధిక ద్రవ్యోల్బణం, డిమాండ్ పెంపు, ఉపాధి కల్పన, 8శాతం వృద్ధిరేటు వంటి కీలక సవాళ్లు కేంద్ర ప్రభుత్వం ముందున్నాయి.



తీవ్రవాదానికి పరాకాష్ట వరల్డ్ ట్రేడ్ సెంటర్ పేల్చివేత

(9/11 యుయస్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ విధ్వంసానికి స్పందనగా)

తేదీ సెప్టెంబర్ 11, 2001 మంగళవారం రోజు. సమయం ఉదయం 8:46 గంటలు. స్థలం అమెరికాలోని న్యూయార్క్ మహానగరం. జనజీవనం ప్రారంభమవుతున్న ఉషోదయ వేళ. హఠాత్తుగా అమెరికన్ ఏయిర్‌లైన్స్ బోయింగ్ 767 విమానం 20,000 గ్యాలన్ల జెట్ ఇంధనంతో వరల్డ్ ట్రేడ్ సెంటర్, డబ్ల్యూటిఓ 110- అంతస్తుల నార్త్ టవర్ 80వ అంతస్తులోకి దూసుకెళ్లింది. ఎవరూ ఊహించని ఈ దుర్ఘటనలో వేల మంది ప్రాణాలు కోల్పోగా, అనేకులు వివిధ అంతస్తుల్లో చిక్కుకుపోయారు. టవర్‌లో చిక్కుకున్న ప్రజల్ని కాపాడే ప్రయత్నాలు జరుగుతున్న సమయంలోనే దాదాపు 9:03 నిమిషాల సమయంలో రెండవ బోయింగ్ - 767 యునైటెడ్ ఏయిర్‌లైన్స్ విమానం-175 డబ్ల్యూటిఓ సౌథ్ టవర్ 60వ అంతస్తులోకి దూసుకుపోయింది. ఈ దుర్ఘటనతో టవర్ నుంచి భయంకర మంటలు ఎగిసిపడ్డాయి. అమెరికాలోని ప్రఖ్యాత ప్రపంచ వాణిజ్య కేంద్రపు జంట ఆకాశహర్మ్యాలు జంట విమానాల దాడిలో అగ్నికి ఆహుతి అవుతున్న వార్త దావానలంలా వ్యాపిస్తున్న వేళ, నగర వీధుల్లో హాహాకారాలు, భయంతో నగరవాసుల అగమ్యగోచర పరుగులు పెడుతున్న వేళలో ఉదయం 9:37 గంటలకు డౌన్‌టౌన్ వాషింగ్టన్ ప్రాంతంలోని యుయస్ మిలిటరీ కేంద్ర కార్యాలయం పెంటగన్ తూర్పు దిక్కున 3వ అమెరికన్ బోయింగ్ ఏయిర్‌లైన్స్ విమానం-77 దూసుకు పోవడం జరిగింది. ఈ దుర్ఘటనలో 125 మంది మిలిటరీ సిబ్బంది, పౌరులతో పాటు విమానంలోకి 64 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. కాలిఫోర్నియాకు వెళ్లాల్సిన యునైటెడ్ ఫ్లైట్ - 93 విమానం హైజాక్ అయిన 40 నిమిషాలకు హైజాకర్లు కాక్‌పిట్‌కు నిప్పంటించడంతో పెన్సిల్వేనియా నవిూప శాన్కున్‌విల్లే క్షేత్రంలో 10:03గంటలకు కుప్పకూలి పోయింది. ఈ దుర్ఘటనలో విమానంలోని 44 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. బోయింగ్ విమానం-767లోని జెట్ ఇంధన మంటలకు తట్టుకోలేక 10:30 గంటలకు నార్త్ టవర్ కుప్పకూలి పోయింది.

09 సెప్టెంబర్ 2001న అల్‌ఖైదా ఇస్లామిక్ తీవ్రవాద హైజాకర్ల నాలుగు జట్లు సృష్టించిన నాలుగు విమానాల విధ్వంసం, జంట టవర్లు కూలిపోవడం, విమానయానం చేస్తున్న ప్రయాణికులతో కలిపి 78 దేశాలకు చెందిన 2,996 మంది పౌరులతో పాటు 19 మంది (3 జట్లలో ఐదుగురు సభ్యులు, ఒక జట్టులో నలుగురు సభ్యులు) సౌథీ అరేబియా, అరబ్ దేశాలకు చెందిన ఆత్మాహుతిదళ తీవ్రవాదులు మరణించగా, దాదాపు 25,000 మంది గాయాలతో బయట పడ్డారు. 1979లో అఫ్ఘానిస్థాన్‌ను రష్యా ఆక్రమించు కోవడంతో మె?దలైన తీవ్రవాద సెగలు నేటికీ ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తూనే ఉన్నాయి.

యుయస్ ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు సహకారం, గల్ఫ్ యుద్ధం, సొమాలియా/లెబనన్/చెచన్యా/కాశ్మీర్‌లలో ముస్లిమ్‌లపై దాడులు, ఫిలిప్పీన్స్‌లో మోరో సంఘర్షనలు, ఇరాక్‌లో విధించిన ఆంక్షలు, మిడిల్ ఈస్ట్‌లో మిలిటరీ దళాలను మోహరిస్తున్న అమెరికాను శత్రు దేశంగా భావించిన అల్‌ఖైదా తీవ్రవాద సంస్థ ఈ నాలుగు విమాన దుర్ఘటనలకు పకడ్బందీగా ప్రణాళికలు వేసి అమలు పరిచింది. డబ్ల్యూటిఓ ట్విన్ టవర్లు కూలిపోవడంతో 2,763 మంది ప్రాణాలు అర్పించారు. పెంటగన్ ప్రధాన కేంద్రంపై దాడి జరిగితే అమెరికా పూర్తిగా బలహీనపడేదని విశ్లేషించారు. ఈ నాలుగు హైజాక్ అయిన విమానాల ద్వారా అల్‌ఖైదా ఆత్మాహుతిదళ తీవ్రవాదులు 'అమెరికాలోని భవనాలు కూల్చవచ్చేమో కాని యుయస్ పునాదులను కదిలించలేరని' నాటి యుస్ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ అదే రోజు సాయంత్రం 7:00 గంటలకు తన టివి ప్రసంగంలో ప్రకటించారు.

నాటి భయంకర మారణహోమానికి ప్రతీకార చర్యగా అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబాన్ పాలనకు రెండు మాసాల్లోనే చరమగీతం పాడటం, అల్‌ఖైదా అగ్రనాయకుడు ఒసామా బిన్ లాడెన్‌ను వెంటాడి 2011లో చంపడం చూశాం. ఈ 9/11 దుర్ఘటన నేపథ్యంలో యుయస్ నియమించిన '9/11 కమీషన్' తన నివేదికను 22 జూలై 2004న సమర్పించడం, ఈ దాడులకు ప్రధాన కారకుడు 'ఖలీద్ షేఖ్ మహమ్మద్' (ప్రస్తుతం అమెరికా కస్టడీలో ఉన్న) అని తేల్చింది. నాలుగు విమానాలను కూల్చివేయడంలో నలుగురు తీవ్రవాదులు ఫ్లైట్ శిక్షణ పొందడం, ఒకేసారి నాలుగు దుర్ఘటనలను జరపాలనే ప్రయత్నం చేయడంలో ఆత్మాహుతి దళాలు అధిక శాతం సఫలీకృతం అయ్యాయనే చెప్పాలి.

9/11 దుర్ఘటనతో 60 బిలియన్ డాలర్ల విలువైన డబ్ల్యూటిఓ టవర్లు నేలమట్టం కావడంతో పాటు అమెరికా ఆర్థిక వ్యవస్థ, స్టాక్ మార్కెట్ కుప్పకూలి పోయింది. ఒక్క న్యూయార్క్ నగరంలోనే 1,43,000 ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. కూలిన టవర్ల శిథిలాలను తొలగించడానికి 750 మిలియన్ డాలర్లు వెచ్చించాల్సి వచ్చింది. ఈ దుర్ఘటన ఫలితంగా వెలువడిన విష పొగలు, దుమ్ము ధూళి కణాల కారణంగా 10,000 మందికి కాన్సర్ సంబంధ వ్యాధులు వ్యాపించాయని 2018లో నిర్ధారించారు. అమెరికన్ ప్రభుత్వం 9/11 రోజున 'దేశభక్తుల దినం (పాట్రియాట్ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. నాటి నుంచి నేటి వరకు అఫ్ఘానిస్థాన్‌లో తాలిబాన్లతో పోరాడుతూ, శత్రువులుగా భావించి, దూరంగా ఉంచుతూ, ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం యుయస్-నాటో దళాల సహకారంతో పని చేసింది. యుయస్-నాటో దళాల ఉపసంహరణ నిర్ణయంతో తిరిగి తాలిబాన్లు అఫ్ఘానిస్థాన్‌ను చేజిక్కించుకోవడం,

రక్తపాతం సృష్టించడం, షరియత్ చట్టాల నిర్బంధ అమలు, మహిళల్ని కట్టడి చేయడం, పౌరుల్ని భయప్రాంతుల్ని చేయడం, తాలిబాన్లకు వ్యతిరేకంగా పని చేశారనే నెపంతో పౌరుల్ని వెతికి చంపడం లాంటి అమానవీయ దుశ్చర్యలకు తెర లేపినట్లు అయ్యింది. అగ్రరాజ్యం అమెరికా పలు సందర్భాలలో తీసుకున్న విదేశాంగ నిర్ణయాలు స్వల్పకాలం మేలు చేసినప్పటికీ, దీర్ఘకాలికంగా యుయస్‌కు నష్టాన్ని కలిగిస్తున్నాయని చరిత్ర చెబుతున్నది. పాముకు పాలు పోసి పెంచితే, ఏదో ఒకరోజు కాటు వేయక మానదు. ఎవరు తీసిన గోతిలో వారే పడతారనే నానుడిని అమెరికా మననం చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది. ఏది ఏమైనా 9/11 దుర్ఘటన అమెరికా చరిత్రలో అత్యంత చీకటి రోజుగా నిలుస్తున్నది. ప్రపంచ దేశాలు తీవ్రవాద ఊడల్ని నిర్దాక్షిణ్యంగా పీకివేయడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందే. ప్రపంతశాంతి కపోతాన్ని స్వేచ్ఛగా ఎగిరే వాతావరణాన్ని కల్పించాల్సిందే.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి.. దాసరి మమతరెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 7: పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులతోపాటు దుస్తుల మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? స్వచ్ఛ పెద్దపల్లి కోసం చేపడుతున్న కార్యక్రమాలలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. చెత్తచెదారం తొలగింపు, మురికి కాలువలను శుభ్రం చేయడం, దోమల వ్యాప్తి నియంత్రణలో వారు అందిస్తున్న సేవలు మరవలేనివన్నారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతితోపాటు పలువురు కౌన్సిలర్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

-ప్రత్యేక పూజలు చేసిన ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): విఘ్నేశ్వరుడు ఎల్లప్పుడు ప్రజల విఘ్నాలను తొలగించాలని గణేష్ ని ఆశీస్సులు అందరి పై ఉండాలని వేములవాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు వేములవాడ పట్టణం లోని పలు మండపాల అయిన వివేకానంద యూత్ , మార్కండయ నగర్ న్యూటైగర్స్ యూత్, మార్కెట్ ఏరియా లో ముధిరాజ్ యూత్ ముధిరాజ్ నగర్ లో డ్రీమ్ బాయ్స్ యూత్, గాంధీ నగర్ మన విఘ్నేశ్వర యూత్ శాస్త్రి నగర్ లో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాథులను ఏనుగు మనోహర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పండుగల లలో వినాయక చవితి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంటుందిని , చిన్నారుల నుంచి పెద్దల వరకు ఆనందోత్సాహాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణ నేపథ్యంలో నిర్వహించుకునే పండుగ అని అన్నారు అనంతరం మండపాల నిర్వాహకులు ,యూత్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిని ఘనంగాసన్మానించారు .

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడూరి మధు , కౌన్సిలర్ నరాల శేఖర్ ,టిడిపి నియోజకవర్గం ఇన్చార్జ్ పులిరాంబాబు ,టిడిపి నాయకులు ముప్పిడి శ్రీధర్ ,ఉమేందర్ గౌడ్ రమణాయాదవ్ ,వలీ మహమ్మద్, కిషన్, భగవాన్ ,చిక్కుడి మల్లేశం ,విజయ్ యాదవ్ ,ఎర్రన్న ,విక్రమ్ యాదవ్ ,బన్నీ ,తదితరులు పాల్గొన్నారు

క్రిమిసంహారక మందు తాగి వృద్ధుడు మృతి

మహబూబాబాద్, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): ్ల పెద్ద వంగర మండలంలోని ఔతాపురం గ్రామంలో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది ఏఎస్ఐ కుమారస్వామి కథనం ప్రకారం. గ్రామానికి చెందిన రాసాల లింగయ్య వయసు 70 ఏళ్లు అనారోగ్య కారణంగా మంగళవారం సాయంత్రం ఇంటి వద్ద పురుగుల మందు తాగాడు గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం లో చేర్పించారు రాసాల లింగయ్య చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుని చిన్న కుమారుడు రాసాల వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయనైనది.

రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూములకు బదలు భూములను ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం.
-భూములే పేద రైతుల జీవనాధారం.
-సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్ రెడ్డి.

సంగారెడ్డి సెప్టెంబర్ 8 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లాలో రీజినల్ రింగ్ రోడ్డు రావడంతో 400 ఎకరాల చిన్న సన్నకారు పేదరైతుల భూములు ఎక్కువగా కోల్పోతున్నారని అందజేశారు. బుధవారం నాడు సాయంత్రం కలెక్టర్ ను కలిసిన అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డు

భూమికి బదులు భూమి ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి జిల్లా కలెక్టర్ డా. శరత్ ను కలిసి వినతి పత్రాలను వేయడంతో చిన్న సన్నకారు పేద రైతులే ఎక్కువ భూములు కోల్పోతు న్నారని అయన తెలియజేశారు. భూములకు బదులు భూములు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. లేని యెడల రైతులు తమ జీవనాధారాన్ని పూర్తిగా కోల్పోతారన్నారు. సంగారెడ్డి మండలం కంది కొండాపూర్ మండలాల్లో పలు గ్రామాల రైతుల భూములు రింగ్ రోడ్ లో కోల్పోతున్నామని ఆవేదనతో తరలి వచ్చారు. భూములకు బదులు భూములు ఇచ్చి రైతులను ఆదుకునే విధంగా ప్రణాళికలు ఉండాలని ఔటర్ రింగ్ రోడ్డు పేదల బ్రతుకులు హరించే విధంగా ఉండకూడదని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయదల్చుకోలేదని కార్యకర్తలు ఎవరు ముందుకు వస్తే వారికి అవకాశం కల్పిస్తానని ఎవరు లేని పక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డిని పోటీలో నిలుపుతానని చెప్పిన వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా , ఎన్నికలకు ఇంకా 16 నెలలు సమయమున్నదని ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, తాళ్లపల్లి సర్పంచ్ ప్రవీణ్ కుమార్ , కౌన్సిలర్లు సంతోష్ కుమార్, జార్జ్ ,కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి మండల అధ్యక్షుడు బుచ్చి రాములు, నాయకులు, రైతులు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

పేదలకు గౌరవ ప్రదం ఆసరా పింఛన్లు : మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): పేదలకు గౌరవ ప్రదమైన జీవితాన్ని అందించేందుకే ఆసరా పెన్షన్లు ఇస్తున్నామని, సీఎం కేసీఆర్ చొరవతో 57 ఏండ్లకు వయో పరిమితి తగ్గించడంతో మరో 10 లక్షల మందికి కొత్తగా అవకాశం వచ్చిందని, కొత్తవాటితో కలుపుకుని ఇప్పుడు ఆసరా పెన్షన్లు దాదాపు అరకోటికి చేరాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. దేశ వ్యాప్తంగా వృద్ధులు, దివ్యాంగులకు మాత్రమే పెన్షన్లు ఇస్తుంటే, దేశంలో ఎక్కడా లేని విధంగా ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు కూడా పెన్షన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని మంత్రి అన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గంలోని ఊరూరా, ఇంటింటికీ కొత్త ఆసరా పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి, రోజంతా జనంతోనే? జనంలోనే?.! గడుపు తున్నారు. కొత్త లబ్ధిదారులతోనే టీ, టిఫిన్, సహపంక్తి భోజనాలు చేస్తున్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం నాంచారి మదూరు గ్రామంలో నాంచారి మదూరు, గుడి బండ తండా ల గ్రామాలకు, అమ్మాపురంలో అమ్మాపురం, జి.కె.తండా ఖానాపురం, గుర్తూరులో, సోమారంలో సోమారం, జమస్తాన్ పూర్ గ్రామాలకు, హరిపిరాలలో హరిపిరాల, దుబ్బతండ, అమర్ సింగ్ తండా, కర్కాల, వెంకటాపురం గ్రామాలకు, కంఠాయపాలెంలో, మడిపల్లెలో మడిపల్లె, ఎస్‌వికె తండా, మాటేడులో మాటేడు, పోలేపల్లి, ఫతేపురం, చింతపల్లిలో చింతలపల్లి, కొమ్మనపల్లి, అచ్చుతండా గ్రామాలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొత్త పెన్షన్లను పంపిణీ చేశారు.గ్రామాల్లో జరిగిన సభల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, పేదలకు గౌరవ ప్రదంతోపాటు భద్రతతో కూడిన జీవితాన్ని ఇవ్వాలని సిఎం భావించారన్నారు. అందుకే కేవలం 70 రూపాయలతో మొదలై 200 రూపాయల దగ్గర ఆగిన పెన్షన్లను 2016, 3016 రూపాయల వరకు పెంచారని చెప్పారు. ఇంత పెద్ద మొత్తం పెన్షన్ గా ఇస్తున్న రాష్ట్రాలు కూడా దేశంలో లేవేన్నారు. గత ఏడాది వరకు ఏడాదికి 12వేల కోట్లు ఖర్చు చేయగా, ఈ ఏడాదికి 2,500 కోట్ల బడ్జెట్‌ను భరిస్తూ ఇస్తున్నారన్నారు. పెన్షన్లలో 69శాతం మహిళలే ఉన్నారని చెప్పారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలే అధికంగా ఉన్నారని మంత్రి వివరించారు. దేశంలో పెన్షన్లు వృద్ధులకు, దివ్యాంగులకు మాత్రమే ఇస్తున్నారు. కానీ, మన రాష్ట్రంలో బీడీ కార్మికులకు, వితంతువులకు, బోదకాలు బాధితులకు, తాజాగా డయాలిసిస్ పేషెంట్లకు కూడా పెన్షన్లు ఇస్తున్న మహానుభావుడు కేసీఆర్ అన్నారు. మనమంతా సీఎం కేసీఆర్ కి రుణపడి ఉండాలి. మన సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవు. సాగునీరు, పంటల పెట్టుబడులు, పంట రుణాలు, రుణ విముక్తి, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్ వంటి అనేక పథకాలను మంత్రి ప్రజలకు వివరించారు.

గణేష్ మండపాల్లో దయాకర్ రెడ్డి పూజలు

-అన్నదాన కార్యక్రమాల ప్రారంభోత్సవం

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని పలు డివిజన్లలో గణేష్ మండపాలను మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం సందర్శించారు. ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. నగరంలోని పలు డివిజన్లతో పాటు కామేపల్లి మండలంలోని పండితాపురంలోని గణేష్ ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు మండపాలను దయాకర్ రెడ్డి సందర్శించారు. విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తుంబూరు దయాకర్ రెడ్డి వెంట మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్, దుంపల రవి, పీఎస్ఆర్ యూత్ నాయకులు రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

విఘ్నాలను తొలగించే గణపతి : రామగుండం సీపీ చంద్రశేఖర్ రెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 7: విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సీపీ చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారన్నారు. ఎలాంటి విఘ్నాలు లేకుండా తాము మొదలు పెట్టిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని మహా గణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందన్నారు. పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద యువత జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. ఇదే రీతిలో నిమజ్జన ఉత్సవాల్లో సైతం ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ రూపేష్, అడ్మిన్ డీసీపీ అఖిల్ మహాజన్, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ఆర్ఐలు మధుకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఐటి, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు

అంతరాయం లేకుండా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

- మున్నేరు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

ఖమ్మం, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): వినాయక నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అంతరాయం లేకుండా పకడ్బంది ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తో కలసి కాల్వోడు సమీపంలోని మున్నేరు, నాయుడుపేట వైపు వున్న మున్నేరు ప్రాంతాలను సందర్శించారు. నిమజ్జనం సమయంలో తీసుకొవాల్సిన జాగ్రత్త చర్యలపై దిశనిర్ధేశం చేశారు. జిల్లా పోలీస్, రెవిన్యూ, మున్సిపల్, ఆర్‌డబి, వైద్య, విధ్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సంబంధిత అధికారుల పర్యవేక్షణలో సకాలంలో సజావుగా నిమజ్జనం ముగిసేవిధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకొవాలని సూచించారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ డీసిపీ లాడఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, అడిషనల్ కలెక్టర్ మధుసూదనరావు, పోలీస్, రెవెన్యూ, వైద్య, విధ్యుత్, మున్సిపల్, అధికారులు పాల్గొన్నారు.

తెరాసలో భారీ చేరికలు

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పొరేషన్ 44వ డివిజన్ లెనిన్ నగర్ నందు పలు పార్టీల నుండి తెరాస స్థానిక కార్పొరేటర్ పాలెపు విజయ అధ్వర్యంలో చర్మకరుల నాయకులు గంట భీమయ్య, పాల్ సంజీవరావు, అధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో 150కుటుంబాలు తెరాస పార్టీలో చేరారు.

చేరిన వారిలో జి వెంకయ్య, భద్రం, వీరస్వామి, బాలరాజు, మరియమ్మ, వెంకయ్య, కొల్లు వెంకటేశ్వర్లు, సూరమ్మ, లక్ష్మీ, ప్రభావతి, గంట సుజాత, నాగమణి, కీసర వెంకయ్య, సైదా చారి, భూక్యా జ్యోతి, బత్తుల పుల్లయ్య, తదితరులు తెరాస పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

స్వచ్ఛ వారోత్సవాలను నిర్వహించాలి : పెద్దపల్లి కలెక్టర్ సంగీత

కరీంనగర్, సెప్టెంబర్ 7: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో స్వచ్ఛ వారోత్సవాలు పగడ్బందీగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ తెలిపారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలోని బాలికల సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడి వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాలు, పారిశుధ్య, తాగునీరు వివరాలు తెలుసుకున్నారు.

స్వచ్ఛ గురుకుల కార్యక్రమం కింద చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు అందించే ఆహారంపై అధిక శ్రద్ధ వహించాలని, నాణ్యతతో, వేడివేడిగా ఆహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. సంక్షేమ వసతి గృహంలో ఉన్న డార్మెంటరీ (పడక గది) పరిశుభ్రం చేయాలని, నీటి ట్యాంకును ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, గర్రెపల్లి గ్రామ సర్పంచ్ సుజాత, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పిల్లలతో అక్షరాభ్యాసం చేయించిన జెడ్పీటీసి జ్యోతిర్మయి.

మహబూబాబాద్, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండల కేంద్రంలోని మహారాజుల కాలనీలో అంగన్వాడీ సెంటర్ వన్ గతంలో ప్రారంభించినప్పటికి పిల్లలతో విద్యాభ్యాసం చేయించలేదు. నేడు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయితో కొబ్బరి కాయ కొట్టి పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం కమిటి చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, స్థానిక ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్ ,టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ , ఉప సర్పంచ్ శ్రీరామ్ రాము ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలక బిక్షపతి, వార్డ్ మెంబర్స్ చెరుకు యాకయ్య, చిలుక రజిత ,టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, అంగన్వాడి టీచర్లు ఏదునూరి రేణుక, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు జీవితాల్లో వెలుగులు నింపాలి

– జిల్లా వ్యాప్తంగా 1,129 చెరువులలో 3.61 కోట్ల చేప పిల్లలు

– జిల్లా వ్యాప్తంగా 187 సొసైటీలకు గాను 14వేల మంది సభ్యులు

– హర్షం వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు

– పూర్తి స్థాయిలో అన్ని చెరువులలో చేపలు వదిలేందుకు అన్ని చర్యలు

– జిల్లాలో ఉచిత చేప పిల్లల పంపిణీని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో కులవృత్తుల జీవితాల్లో వెలుగులు నిండాయి. గొల్లకుర్మలకు పూర్తి సబ్సిడీపై గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీ చేపల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుచేస్తున్నది.

దీంతో మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమయ్యాయి. చేపల పెంపకం కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం కొటపాడు గ్రామంలోని మాచినేని చెరువులో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

తొలుత గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా చేపపిల్లల నిల్వ వాహనాన్ని పరిశీలించి జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయనున్న పరిస్థితులను మత్స్య శాఖ జిల్లా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎంపి వద్దిరాజు రవిచంద్ర, జడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టరు వీపీ గౌతమ్ తో కలిసి చెప పిల్లలను చెరువులో వదిలారు.

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లడుతూ..

ఈ ఏడాది జిల్లాలో 1,129 చెరువులలో 3.61 కోట్ల చేప పిల్లలను పెంచడమే లక్ష్యంగా నిర్ణయించాని, చిన్న, పెద్ద పరిమాణంగల చేప పిల్లలను జిల్లాలోని చెరువుల్లో పెంచనున్నమన్నారు,

పెద్ద చేపపిల్లలు (82-100 మి.మీ), చిన్న చేపపిల్లలను(35-40 మి.మీ) జిల్లా వ్యాప్తంగా చెరువుల్లో వదలనున్నామన్నారు.

చేపకు, చెరువుకు ఉన్న అనుబంధాన్ని తిరిగి నెలకొల్పే సదుద్దేశంతో చెరువుల్లో చేపలను పెంచేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించిన సంగతి తెలిసిందేనని, వందశాతం సబ్సిడీతో పంపిణీ చేసిన చేపలను మత్స్యకారుల సొసైటీల ఆధ్వర్యంలో పెంచడం జరుగుతుందన్నారు. గతంలో కొన్ని చెరువుల్లో నీరు ఉండకపోవడం, మరికొన్ని చెరువుల్లో నీరున్నప్పటికీ ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో నిరుత్సాహంతో కొట్టుమిట్టాడాల్సిన పరిస్థితి నెలకొని ఉండేదని, చెరువుల్లో నీరు లేక కొందరు మత్స్యకారులు వలసలు పోగా, మరికొందరు ఇతర పనులు చేస్తుండేవారన్నారు.

టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా చెరువుల్లో పూడికతీత పనులు, పూర్తైన చెరువుల్లో చేపపిల్లలను పెంచే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందన్నారు.

అక్రమాలకు తావు లేకుండా చేపల పెంపకం

జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో చెరువుల విస్తీర్ణాన్ని బట్టి చేపలను పెంచుతారని, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చేపల పెంపకం జరుగుతున్నదన్నారు.

గ్రామ కార్యదర్శి తదితరులతో కూడిన గ్రామస్థాయిలో కమిటీలను కూడా ప్రభుత్వం నియమించిందని, జిల్లాలో 187 మత్స్యకారుల సొసైటీలుండగా.. వీటిలో 14వేల మంది సభ్యులున్నారని వివరించారు.

ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అందజేయడంతోపాటు చేపల విక్రయాల్లో మత్స్యకారులు నష్టపోకుండా కూడా చర్యలు చేపట్టిందని, జిల్లాలో పెంచిన చేపలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా హైదరాబాద్‌తోపాటు స్థానికంగా విక్రయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు.

చేపలను విక్రయించేందుకు 70 శాతం సబ్సిడీతో వాహనాలను కూడా ప్రభుత్వం ఇప్పటికే మత్స్యకారులకు అందజేసిందని, మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. గొల్ల, కుర్మలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గొర్రెలను పంపిణీ చేసిన ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నదని, గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించిన మత్స్యకారులకు టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి భరోసాను కల్పించిందన్నారు. చేపల పెంపకాన్ని వదిలి ఏదో ఒక కూలీ పని చేస్తూ బతుకునీడుస్తున్న మత్స్యకారుల కుటుంబాల్లో సీఎం కేసీఆర్ తిరిగి వెలుగులు నింపారని, ఇందులో భాగంగా గత ఐదేండ్లుగా మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీతో చేప పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఈనెల 16 నుండి 18 వరకు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు....!

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్.

సంగారెడ్డి, సెప్టెంబర్ 8 (నేటి నిజం ప్రతినిధి) తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్.

సెప్టెంబర్ 16 నుండి 18 వరకు నిర్వహించు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ అన్నారు.

బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జాతీయ సమైక్యత వజ్రోత్సవ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సోమేశ్ కుమార్ మాట్లాడుతూ, ఈ నెల 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ సమైక్యత వజ్రోత్సవలను నిర్వహించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని, అట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా 119 శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో 15 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించాలని, మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, పోలీస్, రెవెన్యూ, జిల్లా అధికారులు, ప్రజలు ఇందులో భాగస్వాములు అయ్యే విధంగా రూట్ మ్యాప్ తయారు చేసుకొని ర్యాలీ ని నిర్వహించాలని తెలిపారు.

సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రాల లో ముఖ్య అతిథులచే జాతీయ పతాకావిష్కరణ ఉంటుందన్నారు .

సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రాల్లో స్వాతంత్ర సమరయోధులు, రచయితలు, కవులు, ప్రముఖ కళాకారులను గుర్తించి సన్మానించాలని, ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా.నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలి : మంత్రి గంగుల

కరీంనగర్, సెప్టెంబర్ 8: జిల్లాలో ఈ నెల 9 న జరుగు వినాయక నిమజ్జనం సజావుగా, సంప్రదాయబద్ధంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ, నగర మేయర్ వై.సునీల్ రావు, జిల్లా అధికారులతో కలిసి వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్‌లో ఏ పండుగ అయినా అన్ని మతాల ప్రజలు కలిసి మెలిసి సోదర భావంతో జరుపుకుంటారని అన్నారు. కరీంనగర్ శాంతి, సామరస్యానికి మారుపేరని, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరారు.

కరీంనగర్ మండపాలలో ఏర్పాటు చేసిన వినాయకులను మానకొండూర్ చెరువు , కొత్తపల్లి చెరువు, చింతకుంట వద్ద కెనాల్లో నిమజ్జనం చేయుటకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద పకడ్బందీ బార్ కేడింగ్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ఒక్కొక్క పాయింట్ వద్ద రెండు పెద్ద క్రేన్లు, ఒక చిన్న క్రేన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జనం స్థలాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను (స్విమ్మర్లను) మూడు షిఫ్టులలో నియమించాలన్నారు.

గణేష్ నిమజ్జనం ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారిని మంత్రి ఆదేశించారు.

సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యాం ప్రసాద్ లాల్, గరీమా అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్, డిప్యూటీ కమిషన్ ఆఫ్ పోలీస్ చంద్రమోహన్ ,జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డా.జువేరియా, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ట్రాన్స్-కో ఎస్ఈ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్ 8: ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నముదాయంలో సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన 335 మంది లబ్ధిదారులకు కోటి 45లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు.

పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. సీఎం సహాయనిధితో పేదలు కార్పొరేట్ వైద్యాన్ని పొందుతున్నారని పేర్కొన్నారు.

గత ప్రభుత్వాలలో కూడా సీఎం సహాయనిధి ఉండేదని అప్పుడు ఆపదలో ఉన్న వారికి అందరికి అందేది కాదని అన్నారు.

తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. పేద వాడి ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్న సీఎం కేసీఆర్ కు ప్రజలు తోడుగా వుండాలని కోరారు.

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

-బైక్ ర్యాలీ.. జాతీయ నేతలకు నివాళి.. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు

-ఎంఐఎం కార్యాలయంలో సమీక్షా సమావేశంలో నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్

కరీంనగర్, సెప్టెంబర్ 8:ఈనెల 16న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని.. అదే రోజు నగరంలో 6000 మందితో, మూడు వేల బైకులతో ర్యాలీ ఉంటుందని, ఈర్యాలీలో పెద్ద ఎత్తున అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. గురువారం ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం నాయకులు, కార్పొరేటర్లతో కలిసి తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ వచ్చే శుక్రవారం నమాజ్ అనంతరం మధ్యాహ్నం 2గంటలకు నాకా చౌరస్తా సాలార్ చౌక్ నుండి జాతీయ జెండాలు చేతబూని, మనమంతా భారతీయులమనే సమైక్య నినాదాలు చేస్తూ.. బైక్ ర్యాలీ మొదలై గాంధీ రోడ్, మంచిర్యాల చౌరస్తా, కోర్టు చౌరస్తా, ఐబీ చౌరస్తా, రాజీవ్ చౌక్, వన్ టౌన్, బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌక్లో ముగుస్తుందని, తెలంగాణ చౌక్లో జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీత ఆలాపన చేస్తామన్నారు. ర్యాలీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రాంల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. కుల, మత, భాష, వర్గ, లింగ, బేధాలు లేని నవ సమాజ నిర్మాణమే ఎంఐఎం పార్టీ లక్ష్మన్నారు. భారతదేశం ఏఒక్కరి సొత్తు కాదని, అన్ని మతాల, ధర్మాల కలయికని, నిజాం రాజ్యం భారతదేశంలో అంతర్భాగమైనప్పుడు, ఈ దేశంలో నివసించేందుకు ముస్లింలు మనసా, వాచా, ఖర్మన ఇష్టపడ్డారని గుర్తు చేశారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని బిజెపి ఎప్పుడు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుందని, సెప్టెంబర్ 17 వచ్చిన ప్రతి ఏటా అనవసరమైన రాద్ధాంతాన్ని బిజెపి చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ఎలాంటి అలజడులు, విధ్వంసాలు లేకుండా ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగిస్తుంటే, బిజెపి పార్టీ దాన్ని చూసి ఓర్వలేక ప్రతిసారి రాష్ట్రంలో ఒక కొత్త అలజడిని రేపాలని కుట్రలు చేస్తుందని విమర్శించారు. మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ మాట్లాడుతూ భారత్-చైనాకు మధ్య నాడు జరిగిన యుద్ధంలో భారతీయ సైనికులకు మద్దతుగా రక్షణ కోసం నిజాం నవాబు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ టన్నుల కొద్దిగా బంగారాన్ని విరాళంగా రక్షణ శాఖ నిధి ఇచ్చారని గుర్తు చేశారు. నిజాం పాలనను తప్పు పట్టడానికి నాటి నిజాం కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బిజెపి పాత్ర లేదని వెల్లడించారు. బిజెపి పార్టీ రోజు చరిత్రను వక్రీకరించే పనిలో నేటి యువతకు, భావోద్వేగాలు రెచ్చగొట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుందని చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్హత్ అలీ, జాయింట్ సెక్రెటరీ హఫీజ్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, అలిబాబా, అజర్ దబీర్, డివిజన్ల అధ్యక్షులు సయ్యద్ ఖమరుద్దీన్, ఇబ్రహీం, సాజిద్, అన్నెమల్ల సురేశ్, సాజిద్ మాజిద్, ఫర్హాజ్ తదితరులు పాల్గొన్నారు.

భరత్ జోడో యాత్రకు మద్దతుగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాదయాత్ర

సంగారెడ్డి సెప్టెంబర్ 8 (నేటి నిజం ప్రతినిధి) రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కు సంఘీభావంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంగారెడ్డి నియోజకవర్గంలోని గణేష్ గడ్డ నుండి కంది వరకు కొనసాగిన పాదయాత్ర కంది గ్రామంలో అంబేద్కర్ విగ్రానికి పూల మాల వేసి పాదయాత్ర ముగించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి,డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి,కుమార్తె జయరెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి, మండల ,బ్లాక్ ప్రెసిడెంట్ లు, నాయకులు,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్ల ఇంట్లో చిరునవ్వులు చిందించాలనే కల్యాణలక్ష్మి

- ఎలాంటి పరిస్థితుల్లోనైనా సంక్షేమం ఆగలేదు.. ఆగదు

- రాష్ట్రంలో నిర్విరామంగా కొనసాగుతున్న సంక్షేమ పథకాలు

- 127 మంది లాబ్ధిదారులకు గాను రూ.1.27 కోట్ల విలువైన కల్యాణలక్ష్మి చెక్కులు

- చెక్కు, చీర తో పాటు లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ప్రతి ఒక్క హామి నిర్విరామంగా కొనసాగుతున్నాయని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

ఖమ్మం అర్బన్ లో మంజూరైన 127 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు గానూ రూ.1.27 కోట్ల విలువైన చెక్కులను ఖమ్మం వీడియోస్ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ స్వయంగా పంపిణీ చేశారు.

అనంతరం ఆయా లబ్ధిదారుల కలిసి సహపంక్తి భోజనం చేశారు. వారితో కలిసి కాసేపు ముచ్చటించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

గతంలో పేద ఇంటి ఆడపిల్ల పెళ్లి చేయాలంటే పెద్ద వ్యాపారస్తుల వద్ద అప్పు చేసి పెళ్లి చేయాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ దూరదృష్టితో ఆలోచించి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఆడపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు కు అన్నగా అండగా ఉంటానని ఇచ్చిన హామి మేరకు కల్యాణలక్ష్మీ, షాది ముభారక్ పథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు.

కల్యాణలక్ష్మి రూపంలో మొదటిగా 50,000, తరువాత 75,000 నుంచి, నేడు లక్ష నూట పదహారు రూపాయలు ఇవ్వడం వల్ల ఆ ఇంటికి అండగా, పెద్దన్నగా నిలిచారన్నారు.

పెళ్లి సమయంలో ఒక వేళ అప్పు చేసినా కల్యాణలక్ష్మి వల్ల అప్పు తీర్చవచ్చు అన్న ధైర్యం తల్లిదండ్రులకు కల్పించారని అన్నారు.

పేద ఇంటి ఆడపిల్ల కుటుంబానికి అండగా నిలిచిన నాయకుడు కెసిఆర్ కళ్యాణ లక్ష్మి రూపంలో వారిని ఆదుకుంటున్నామన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల పథకం ప్రకారమే ఆసరా పింఛన్ రైతుల కొరకు రైతుబంధు, రైతు భీమా 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అవన్ని నిర్విరామంగా, విజయవంతంగా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు సంతోషంగా సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని సీఎం కేసీఆర్ కోరిక అని తెలిపారు.

మహిళలు ఈ కళ్యాణలక్ష్మి డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.

దేశంలో కల్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్ష 116 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు.

ఆసరా పథకం కింద వృద్ధులు, వితంతువులకు రూ.2016, దివ్యాంగులకు రూ.3016 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు టీఆర్ఎస్ సర్కారు అండగా నిలుస్తుందని మంత్రి పువ్వాడ అన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఏ రాష్ట్రం తెలంగాణకు సాటి రాదన్నారు. దేశంలో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు తీవ్ర కరంట్ సంక్షోభం ఎదుర్కొంటున్నాయని మంత్రి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క సంక్షేమ పథకం కూడా ఆపలేదని, కోవిడ్ లాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా అన్ని పథకాలు విజయవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు.

ప్రణాళికాబద్ధంగా తెలంగాణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు ఏ శక్తులూ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏం చేయలేవని మంత్రి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, తహసీల్దార్ శైలజ, సుడా చైర్మన్ విజయ్, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

మంత్రి అజయ్ కు అభినందనలు తెలిపిన టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) బృందం

ఖమ్మం, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర రవాణాశాఖ మంత్రి గా మూడేళ్లు పూర్తి చేసు కోని నాల్గవ వసం తం లోకి అడుగుడుతున్న సం దర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను గురువారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాల యంలో టియూడబ్ల్యూజే (టిజెఎఫ్) జిల్లా కమిటీ ఆదర్యంలో విలేకరుల బృందం కలిసి అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే(టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టెంజూ జిల్లా అధ్యక్షులు అడపాల నాగేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరావు, అక్రెడిషన్ కమిటీ సభ్యులు బొల్లం శ్రీనివాస్, నారాయణ రావు, శెట్టి రజనీకాంత్, యూనియన్ జిల్లా నాయకులు అమరవరపు కోటేశ్వరరావు, కొత్త యాకేష్, ముత్యాల కోటేశ్వరరావు, కొరకొప్పుల రాంబాబు, టీఎస్ చక్రవర్తి, వసం నగేష్, సిహెచ్ శ్రీను, పానకల్ రావు, బండి కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ భరోసా బైక్ ర్యాలీ లో భాగంగా కొండాపూర్ మండలం గిర్మపుర్ గ్రామస్థులతో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగారెడ్డి నియోజికవర్గం ఇంఛార్జి రాజేశ్వర్ రావు దేశ్ పాండే .

గణేష్ మండపాలను సందర్శించిన సుడా చైర్మన్

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీ మరియు బొమ్మన సెంటర్ నందు ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, సందర్శించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గణేష్ మండపాల వద్ద గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్, నరేందర్, 55 వ డివిజన్ నాయకులు, బొమ్మన సెంటర్ సుంకర చిరంజీవి, రాజేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

మెదక్, సెప్టెంబర్ 8: నేటినిజం ప్రతినిధి):విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. గురువారం తన ఛాంబర్ లో డి.ఆర్..డి.ఓ. శ్రీనివాస్, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ, యునెస్కో జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ తో కలిసి క్రిములు కాదు ఆహారం తినండి అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, ఎక్కడైనా ఆహారం తినడానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, లేకుంటే వ్యాధికారక క్రిములు చేతుల ద్వారా శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి గురిచేస్తాయని అన్నారు. అనంతరం మెదక్ పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించి విద్యార్థినులతో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఆహారం రుచికరంగా వండుతున్నారా అని వివరాలడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ ను సందర్శించి మెనూ చార్ట్ ను అక్కడ ఏర్పాటు చేయాలని వార్డెన్ కు సూచించారు. వంట గదిలో ఉన్న సరుకులను పరిశీలించి చక్కగా సర్ది పెట్టుకోవాలన్నారు. వంట గది వెనుక పారుతున్న మురుగు నీరును చూసి వెంటనే కాలువ తీసి మురుగు నీరు పోయేలా చూడవలసినదిగా అక్కడే ఉన్న మునిసిపల్ కమిషనర్ శ్రీహరిని ఆదేశించారు. వసతి గృహ గదులను సందర్శించి సరిపోను పరుపులు లేకపోతె పై అధికారులకు తెలిపి ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. ఆ తరువాత తరగతి గదులకు వెళ్లి అప్పుడే లెక్కల సబ్జెక్టు అయిన పాఠ్యాంశంపై పిల్లలను ప్రశ్నించి బోర్డుపై లెక్కలు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు ఎల్లపుడు పరిశుభ్రతను పాటించాలని, సబ్బుతో చేతులను శుభ్రపరచుకోవాలని, పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటామని హితవు చెప్పారు. అలాగే జిల్లాలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ఆరోగ్యం పై అధికారుల పర్యవేక్షణ ఉండాలని వసతి గృహాలలో స్నానపు గదులు, మూత్రశాలలు, వసతి గృహ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థులకు మెనూ ప్రకారంగా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘీక సంక్షేమ శాఖ సహాయ కార్యదర్శి శ్రీదేవి, జిల్లా సమన్వయ అధికారి, ప్రధానాచార్యులు వరలక్ష్మి , వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, మునిసిపల్ కమిషనర్ శ్రీహరి, ఉపాధ్యాయులు లక్ష్మి, సలోమి, మేషక్ , దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో నీటి సంరక్షణకు విశేష కృషి చేస్తున్న వ్యక్తులకు, సంస్థలకు 4వ నేషనల్ వాటర్ అవార్డ్స్

మెదక్, సెప్టెంబర్ 8: నేటినిజం ప్రతినిధి): సమాజంలో నీటి సంరక్షణకు విశేష కృషి చేస్తున్న వ్యక్తులకు, సంస్థలకు 4వ నేషనల్ వాటర్ అవార్డ్స్ (జాతీయ నీటి అవార్డులు) ఇచ్చుటకు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఎంట్రీలను ఆహ్వానిస్తున్నదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జల వనరులు, నది అభివృద్ధి మరియు గంగా పునరుజ్జీవన శాఖ దేశంలోని నీటి వనరులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నదని ఆమె తెలిపారు. అందులో భాగంగా సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు, సంస్థలు, గ్రామ పంచాయతీలు , పట్టణ , స్థానిక సంస్థలు, కార్పొరేట్ రంగంలో పనిచేస్తున్న వ్యక్తులతో సహా అందరిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2018 నుండి జాతీయ నీటి అవార్డులను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు. ముఖ్యంగా భూగర్భ జలాలను పెంపొందించడానికి, వర్షపు నీటి సంరక్షణ, నీటి రీసైక్లింగ్ మరియు మెరుగైన నీటి వనరుల నిర్వహణతో పాటు నీటి సంరక్షణకు వివిధ సంస్థలు, వ్యక్తులు అనుసరిస్తున్న వినూత్న పద్ధతులు, తీసుకుంటున్న వివిధ చర్యలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం నేషనల్ వాటర్ అవార్డ్స్ ఇస్తున్నదని అందులో భాగంగా ఈ 4 వ జాతీయ నీటి అవార్డుల ఎంపికకు ఎంట్రీలను ఆహ్వానిస్తున్నదని ఆమె తెలిపారు. 11 రకాల క్యాటగిరీలలో ఎంట్రీలను ఆహ్వానిస్తున్నదని, ఒక్కో విభాగంలో ప్రథమ,ద్వితీయ, తృతీయ అవార్డులను ఎంపిక చేసి నగదు పురస్కారాలు ఇవ్వనున్నదని ఆమె తెలిపారు. క్యాటగిరి వారీగా వివరాలు ఇలా... ఉత్తమ రాష్ట్రం, జిల్లా, గ్రామ పంచాయతీ, అర్బన్ లోకల్ బాడీ తో పాటు ఉత్తమ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ఉత్తమ పాఠశాల, ఉత్తమ సంస్థ, ఉత్తమ పరిశ్రమ, ఉత్తమ స్వచ్ఛంద సంస్థ, ఉత్తమ వాటర్ యూసర్ అసోసియేషన్, సి.ఎస్.ఆర్. కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తమ పరిశ్రమలు ఈ ఎంట్రీలకు అర్హులని ఆమె తెలిపారు. మార్గదర్శకాలు, ఇతర వివరాలకు www.awards.gov.in వెబ్ సైట్ ను సంప్రదించవలసినదిగా ప్రతిమ సింగ్ సూచించారు. అర్హత ఉన్నట్లు భావిస్తున్న ఆసక్తి గల సంస్థలు, వ్యక్తులు ఈ నెల 15 లోగా తమ ఎంట్రీలను ఆ వెబ్ సైట్ నందు పూర్తి వివరాలతో పంపి జిల్లాకు అధిక సంఖ్యలో అవార్డులు తీసుకురావాలని కోరారు.

పేదల అభివృద్ధి, సంక్షేమంతో మూడేళ్ళు పూర్తి చేసుకున్న మంత్రి పువ్వాడ

-నిత్యం ప్రజల కోసమే. ప్రజలతోనే.. ప్రజల వద్దకే

- అభివృద్ధిని కొత్తగా పరిచయం చేసిన మంత్రి పువ్వాడ

- రవాణా మంత్రిగా మూడేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా శాలువాలతో సత్కరించిన నాయకులు, అభిమానులు

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): పేదల అభ్యున్నతి కోసం సమాజానికి తనవంతుగా ఏదో చేయాలని తాపత్రయంతో గెలిచిన తనకు తెలంగాణ ప్రభుత్వం మంత్రిగా అధృత అవకాశం ఇవ్వటం పట్ల దాన్ని పేదల సంక్షేమానికోసం నిత్యం ఆరటపడ్డారు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

గెలిచిన తొలి రోజు నుండి అభివృద్ధి, సంక్షేమం తోనే మూడేళ్ళు పూర్తి చేసుకున్నారు.

నిత్యం ప్రజల కోసం.. ప్రజలతోనే.. ప్రజల వద్దకే... పాలన తీసుకెళ్ళి నూతన ఒరవడి సృష్టించాలని ఎంతో యోచన చేసి అనేక కార్యక్రమాలు రూపొందించారు.

ఎమ్మెల్యేగా గెలిచిన తోలి నాళ్ళలో ఖమ్మం కార్పొరేషన్లలో కేవలం 12వేల మందికి మాత్రమే పెన్షన్ లు వచ్చేవి. శరవేగంగా విస్తరిస్తున్న ఖమ్మంలో ఎందరో అర్హులైన పేదలకు పెన్షన్ రాని వారు అప్పటి ఎమ్మెల్యే పువ్వాడ ఇంటి ముందు వందల మంది పడిగాపులు కాచి తమకు ప్రభుత్వం నుండి పెన్షన్ ఇప్పించాలని విజ్ఞప్తుల వెల్లువలు కురిపించారు.

స్పందించిన పువ్వాడ కేవలం నా ఇంటి ముందు ఉన్న వారికి మాత్రమే కాదు నిజంగా అర్హులైన వారికి పెన్షన్ ఇవ్వాలని సంకల్పించారు. హుటాహుటిన ఆయా పేదలను వెంటవేసుకుని అధికారులను కలిసి సమస్యను విన్నవించారు.

స్పందించకపోవడంతో జిల్లా కలెక్టరేట్ నందు నిరాహార దీక్షకు దిగారు. దీంతో ఖమ్మం ప్రజలు పువ్వాడ అజయ్ కుమార్ వెనుక నిలబడ్డారు. తమకు పువ్వాడ వల్లే న్యాయం జరుగుతుంది అని బలంగా నమ్మారు.. వెంట నడిచారు.

విషయం హైదరాబాద్ చేరి ఆయా సమస్యను పరిష్కరించాలని నాటి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు రావడంతో ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేశారు. అప్పటి వరకు ఖమ్మం లో 12 వేలు పెన్షన్ లు ఉండగా పువ్వాడ దీక్ష వల్ల మరో 10వేల మంది అర్హులైన పేదలు లబ్ధి పొందారు.

అదే పెన్షన్ లు ఇపుడు మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో మరో 7వేలు పెరిగి మొత్తం దాదాపు 30 వేలు ఒక్క ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు ఖమ్మం కార్పొరేషన్ దుస్థితిని, గతి ని మార్చాలని ఉదయమే సైకిల్ ఎక్కి వాడ వాడల తిరిగి, ప్రజలకు కావలసింది ఎంటి.. ఇంకా ఏమి చెయ్యాలి అని స్వయంగా తెలుసుకునేందుకు సైకిల్ పై తిరుగుతూ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి ప్రజలకు అందాల్సిన సౌకర్యాలు, సేవలను అందేలా చేశారు.

కనీస సౌకర్యాలైన త్రాగునీరు, రొడ్లు, అంతరాయం లేని విద్యుత్, మురుగు కాల్వలు ఇతర సమస్యలను పరిష్కరించారు.

సామాన్యులు తమ ఆడబిడ్డలకు పెళ్లి చేసి అప్పులపాల అవ్వకుండా ఉండాలని ప్రభుత్వం సంకల్పించిన దరిమిలా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా రూ.లక్ష ఇచ్చింది. దానిలో ఎలాటి తప్పులు దొర్లకుండా, మధ్యవర్తులు లేకుండా చేసి అధికారులకు స్పష్టమైన ఆదేశాలతో అర్హులైన ప్రతి పేదవాడికి ఈ పథకాన్ని మంజూరు చేసేలా చర్యలు తీసుకుని, మంజూరైన చెక్కులను తానే స్వయంగా మోటార్ సైకిల్ పై వెళ్లి లబ్ధిదారుల ఇంటి వద్దే చెక్కులు ఇచ్చిన గుర్తులు ఖమ్మం ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు.

మంత్రి పువ్వాడ ప్రయత్నం చూసి యావత్ రాష్ట్రం మొత్తం అనుసరించడం ప్రారంభించింది. అనేక నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు అనుసరించాల్సి వచ్చిన పరిస్థితులు చూస్తున్నాం.

ఖమ్మం ప్రజలకు అభివృద్ధిని కొత్తగా పరిచయం చేసిన చూపించిన ఘనత మంత్రి పువ్వాడ సొంతం రవాణా మంత్రిగా మూడేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా ఆత్మీయంగా శాలువాలతో సత్కరించిన నాయకులు, అభిమానులు.

రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా మూడేళ్ళు పూర్తి చేసుకుని నాలుగవ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మం వీడియోస్ కాలనీ లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి పలువురు అభినందనలు తెలిపారు.

పలువురు ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేరు వేరు గా ఏర్పాటు చేసిన కేక్ లను కట్ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ కు పలు శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాలు, పుష్పగుచ్చంలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాబినెట్ లో పని చేయడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. కోట్లాది సాధించుకున్న తెలంగాణ ను అన్ని రంగాల్లో ముందుంచేందుకు ఉద్యమ నాయకుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు.

రాష్ట్ర ప్రగతిలో నాకు భాగస్వామ్యం కల్పించినందుకు వారికి నేను రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

నాపై నమ్మకం ఉంచి నాకు కేటాయించిన రవాణా సంస్థ (ఆర్టీసీ), రవాణా శాఖలు తనకు రెండు కళ్ల లాంటివని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో కీలకమైన ఈ రెండు రంగాలను అందరి సహాయ సహకారాలతో ప్రజలకు మరింత చేరువ చేయడానికి పలు సంస్కరణలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.

విద్య రంగంలో సహకారం అనే అంశం పైభారతదేశానికి మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు మధ్య అవగాహన పూర్వక ఒప్పంద పత్రంపై సంతకాల కు ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: విద్య రంగం లో సహకారం అనే అంశం పై భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ కు మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ కు మధ్య ఒక అవగాహన పూర్వక ఒప్పంద పత్రం (ఎమ్ఒయు) పై సంతకాలు చేయడాని కి మాన్య ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. భారతదేశాని కి మరియు యుఎఇ కి మధ్య విద్య రంగం లో ప్రస్తుతం కొనసాగుతూ ఉన్న సహకారాన్ని మరింత గా బలపరచడం తో పాటు ఇతర తత్సంబంధిత కార్యక్రమాల పరిధి ని విస్తరించడం అనేవి ఈ ఎమ్ఒయు యొక్క ఉద్దేశ్యాలు గా ఉన్నాయి.

విద్య రంగం లో యుఎఇ తో 2015వ సంవత్సరం లో కుదిరిన ఒక ఎమ్ఒయు యొక్క కాల పరిమితి 2018వ సంవత్సరం లో ముగిసిపోయింది. రెండు దేశాల విద్య శాఖ మంత్రుల మధ్య 2019వ సంవత్సరం లో జరిగిన ఒక సమావేశం లో, ఒక కొత్త ఎమ్ఒయు పై సంతకాలు చేద్దామని యుఎఇ పక్షం ప్రతిపాదించింది. కొత్త ఎమ్ఒయు లో భారతదేశం యొక్క విద్య బోధన తాలూకు ఇకోసిస్టమ్ లో జాతీయ విద్య విధానం (ఎన్ఇపి) 2020 ద్వారా తీసుకు వచ్చిన మార్పుల ను కూడా చేర్చడం జరిగింది.

విద్య తాలూకు సమాచారం యొక్క ఆదాన ప్రదానం, టెక్నికల్ ఎండ్ వొకేషనల్ ఎడ్యుకేషన్ ఎండ్ ట్రైనింగ్ (టివిఇటి) యొక్క బోధన సిబ్బంది లో సామర్థ్యాన్ని పెంపొందింపచేయడం, శిక్షణ, సంయుక్త డిగ్రీ కోర్సులు / డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాముల కోసం రెండు దేశాల లో ఉన్నత విద్య సంస్థల తో పాటు ఈ తరహా ఇతర రంగాల మధ్య శిక్షణ సంబంధి సహకారానికి మార్గాన్ని సుగమం చేయడం అనేవి ఈ ఎమ్ఒయు ఉద్దేశ్యాలు గా ఉన్నాయి.

ఈ ఎమ్ఒయు భారతదేశాని కి మరియు యుఎఇ కి మధ్య విద్య సంబంధి సహకారాని కి నూతన జవసత్త్వాలను ప్రసాదిస్తుంది.

అంతేకాక విద్య సంబంధి గతిశీలత ను పెంపొందింప చేస్తుంది. భారతీయుల కు యుఎఇ ఒక ప్రముఖమైన కార్యస్థలం గా ఉన్నందువల్ల టివిఇటి లో సహకారం అనే అంశాన్ని కూడా ఈ ఎమ్ఒయు లో పొందుపరచడమైంది.

ఈ ఎమ్ఒయు పై సంతకాలు అయ్యే తేదీ నాటి నుండి అయిదు సంవత్సరాల కాలం పాటు అమలు లో ఉంటుంది. రెండు పక్షాల సమ్మతి తో ఈ ఎమ్ఒయు దానంతట అదే నవీకరణ అయిపోయేందుకు కూడాను ఆస్కారం ఉన్నది. ఒకసారి సంతకాలు అయ్యాయి అంటే ఈ ఎమ్ఒయు 2015వ సంవత్సరం లో యుఎఇ తో కుదుర్చుకొన్న ఇదివరకటి ఎమ్ఒయు రద్దయిపోయి, దాని స్థానం లో ఇది అమలులోకి వస్తుంది.

భారతదేశం అంటే అవకాశాలు అని అర్థం ఇది కేవలం భారతదేశ దశాబ్దం మాత్రమే కాదు, ఇది భారతదేశ శతాబ్దం: స్టాన్ ఫోర్డ్ విద్యార్థులతో కేంద్ర మంత్రి శ్రీ పియూష్ గోయల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: 'భారత దేశం' అంటే 'అవ కాశాలు' అని, ఇది కేవలం భారత దేశ దశబ్దమే కాదు శతాబ్దం అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, వినియోగ దారుల వ్యవహారాలు, ఆహార ,ప్రజా పంపిణీ , జౌళి శాఖల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అన్నారు. ఈ రోజు శాన్ ఫ్రాన్సిస్కో లోని స్టాన్ ఫోర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో అధ్యాపకులు, విద్యార్థులతో శ్రీ పీయూష్ గోయల్ సమావేశమయ్యారు.

త్వరితగతిన మార్పు చెందగల, తన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసుకోగల, వడానికి, తన వ్యవస్థలను మెరుగుపరచుకోగల, సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా ఉపయోగించగల, ప్రపంచంలోన అత్యుత్తమ వాటి నుండి నేర్చుకోగల బలమైన పునాదిని ఏర్పరచుకోవడంలో భారతదేశం గత కొన్ని సంవత్సరాల సమయాన్ని చక్కగా సద్వినియోగం చేసుకుందని శ్రీ గోయల్ అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు, దేశంలో పుట్టిన ప్రతి బిడ్డ మెరుగైన జీవితం, ఉజ్వల భవిష్యత్తు కు హక్కు కలిగి ఉండేలా భారత దేశం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

గత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 675 బిలియన్ డాలర్లు దాటిన భారత ఎగుమతులను గురించి ప్రస్తావిస్తూ, 2030 నాటికి అంతర్జాతీయ వాణిజ్యాన్ని 2 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని దేశం ఇమ్మడు కోరుకుంటోందని, భారతదేశం తన 100 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకునే సమయానికి అది 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అవుతుందని ఆయన అన్నారు.

భారతదేశం ప్రపంచానికి అందించే అవకాశం అలాంటిదని, ఇది కేవలం భారతదేశ దశాబ్దం మాత్రమే కాదని, ఇది భారతదేశ శతాబ్దం అని ఆయన అన్నారు.ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ,స్టార్టప్ ఛాంపియన్ లుగా వేగంగా ఆవిర్భవిస్తున్న భారతదేశ యువతపై తన విశ్వాసాన్ని వ్యక్తం చేసిన శ్రీ గోయల్, భారతదేశ నూతన విద్యావిధానం ఉదార విద్యకు ఒక ఉత్తేజాన్ని ఇస్తోందని, ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలతో లోతైన సహకారాన్ని చూస్తోందని అన్నారు.

భారతదేశ భవిష్యత్తు కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన దార్శనికతను, ప్రణాళికలను కొన్ని దృఢమైన యాజమాన్య సూత్రాల ఆధారంగా ఆవిష్కరించారు శ్రీ గోయెల్ తెలిపారు. ఎల్ ఇ డీ లైటింగ్ విప్లవాన్ని ఇందుకు నిదర్శనంగా పేర్కొన్న శ్రీ గొయెల్, ఇంధన రంగం సుస్థిరత పై 2014 లో ప్రధాన మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టానని, విద్యుత్ రంగంలో పెట్టుబడుల భారాన్ని తగ్గించడానికి, సామాన్యుల విద్యుత్ బిల్లులను తగ్గించడానికి, 2015లో ఎల్ ఈడీ లైటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన వివరించారు.

అత్యంత ఖరీదైన ఎల్ ఈడి దీపాల కొనుగోలుకు సబ్సిడీని ఉపసంహరించుకోవాలన్న ప్రధాన మంత్రి నిర్ణయం ఎల్ ఇడి లైటింగ్ ను ప్రోత్సహించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నంలో నిర్వహించే క్షణం అని శ్రీ గోయల్ అభిప్రాయపడ్డారు. దిగుమతిదారుల నుండి పంపిణీదారుల నుండి సరఫరాదారుల వరకు ప్రభుత్వం వాటాదారులందరితో విస్తృతంగా నిమగ్నమైంది, కొంతవరకు ఆర్థిక వ్యవస్థలను తీసుకురావడం ద్వారా , సరఫరాదారులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను కొంతవరకు సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా ఈ కార్యక్రమం మొదటి సంవత్సరంలోనే ఎల్ఇడి బల్బ్ ధరను విజయవంతంగా 85%ఎల్ ఇ డి లైటింగ్ కార్యక్రమం విజయవంతం కావడం కోసం భారత దేశం రూట్ కాజ్ అనాలిసిస్ , ఇన్నోవేటివ్ ఫైనాన్సింగ్ మోడల్స్ , ఎకానమీస్ ఆఫ్ స్కేల్ వంటి పలు మేనేజ్ మెంట్ సూత్రాలను విజయవంతంగాఉపయోగించుకున్నట్లు ఆయన తెలిపారు.ఆ కార్యక్రమం కారణంగా భారత దేశం సుమారు 80 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను ఆదా చేయగలిగిందని, ఒకప్పుడు ఎల్ ఈడీ ల్యాంపుల నికర దిగుమతి దారుగా ఉన్న భారతదేశంప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేసే అనేక మంది హై క్వాలిటీ ఎల్ ఇ డీ ల్యాంపుల తయారీదారులను కలిగి ఉందని శ్రీ గోయల్ తెలిపారు.ఈ ఒకే ఒక కార్యక్రమం ద్వారా వచ్చిన భారీ మార్పును ప్రస్తావిస్తూ, భారతదేశం ఇప్పుడు ఇలాంటి వందలాది పరివర్తనాత్మక కార్యక్రమా లను ప్లాన్ చేస్తోందని శ్రీ గోయల్ చెప్పారు. భారతదేశ ఫిన్ టెక్ విజయం గురించి మంత్రి మాట్లాడుతూ, అన్ని డిజిటల్ లావాదేవీ లలో దాదాపు 40 శాతం నేడు భార తదేశం వెలుపల జరుగు తున్నాయని, చిన్న విక్రేతలు కూడా డిజిటల్ చెల్లింపులను అంగీకరిస్తున్నారని అన్నారు.

విఘ్నేశ్వరుని దీవెనలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): విఘ్నేశ్వరుని కృపతో వర్షాలు సకాలంలో కురిసి పంటలు సంవృద్ధిగా పండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షించారు.

గురువారం ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలలో ఎర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి పువ్వాడ ప్రారంభించారు.

ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్, ముస్తఫా నగర్, మేదర బజార్, శ్రీనివాస నగర్, ఇందిరా నగర్ లలో ఆయా వినాయక ఉత్సవ సమితి అధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఎర్పాటు చేసిన అన్నదానంను ప్రారంభించి స్వామి వారి ఆశీర్వాదం అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం బాగుంటుంది అని అలాంటి రైతుకు వెన్నుగా నిలిచిన ప్రభుత్వం మన టిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు.

ఆ విఘ్నేశ్వరుడి దివేనలతో ప్రజల జీవితాల్లో విఘ్నలూ తొలిగి సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.

ఆయా మండపాల వద్ద అర్చకులు మంత్రి పువ్వాడ కు ఘనంగా స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ శోభాయాత్ర నిర్వహించుకోవాలి అని యువతకు పిలుపునిచ్చారు.

ఆ విగ్నేశ్వరుని దీవెనలతో ప్రజల జీవితాలలో విఘ్నాలు తొలగి ఉండాలని కోరుకున్నారు.

అనంతరం ఉత్సవ కమిటీ సభ్యుల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

పరిశుభ్రతపై అవగాహన

ములుగు , సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన 8.09.2022 గురువారం రోజున ములుగులో గల లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఇందులో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు కౌమార దశలో వచ్చే మార్పులు వ్యక్తిగత శుభ్రత అనే అంశంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్య కరంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్టులు డాక్టర్ ఫ్రాన్సిస్ డాక్టర్ శృతి వసంత గారు లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ రేజియ నాయ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ములుగుజిల్లా కేంద్రంలో ని కృష్ణా కాలనిలో గణపతి నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా గురువారం నాడు పడమటింటి నగేష్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిచిన ములుగు ఆఖీం రమాదేవి గారు....!

ములుగు జిల్లా స్వచ్ఛ గురుకుల కార్యక్రమం

ములుగు , సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): ములుగు ఎంపీపీ శ్రీమతి గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ గారు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ గురుకుల కార్యక్రమం లో భాగం గా ఈరోజు జాకారం గ్రామం లోని మినీ గురుకులం లో స్వచ్ఛ గురుకుల కార్యక్రమం లో ములుగు ఎంపీపీ గారు పాల్గొని గురుకుల టీచర్స్ తో కలిసి హాస్టల్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలిగించారు తరువాత హాస్టల్ లోని విద్యార్థుల తో హాస్టల్ లోని వసతుల గురించి మరియు ఆహారం ఎలా ఉంటుందని మరియు టీచర్స్ విద్య భోధన ఎలా చేస్తున్నారు అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు

ఈ కార్యక్రమం లో తెరాస జిల్లా నాయకులు అజారుద్దిన్ వేణు వెంకటేష్ అక్రమ్ కార్తీక్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అక్షరీయం
సెషన్ - 2
ఆత్మీయ సన్మానము
పల్లిపట్టు నాగరాజు
యాలై పూడ్చింది
కేం

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో గణేష్ నిమర్జనం

–మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మహబూబాబాద్, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ గణేష్ నిమర్జనం నిర్వహించబడుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ నెల 9,10 వ తేదీలలో మహబూబాబాద్ జిల్లా పరిధిలో నిర్వహింబడే గణేష్ నిమర్జనం సందర్భంగా జిల్లా పరిధి అధికారులకు మరియు ప్రజలకు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా నిమర్జనం జరిగే ప్రదేశాల్లో బందోబస్తు ఏర్పాట్లతో పాటు, గణేష్ ప్రతిమలను నిమర్జనం చేసేందుకుగాను క్రేన్ల వినియోగం, సిసి కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూంల ఏర్పాట్లతో పాటు, నిమర్జన ప్రదేశంలో గజ ఈతగాళ్ళ నియామకం, విద్యుత్తు ఏర్పాట్లు మరియు నిమర్జనం జరిగే సమయంలో పోలీస్ అధికారులు నిర్వహించాల్సిన విధులతో పాటు నిమర్జనం కోసం గణేష్ ప్రతిమలతో తరలించే వాహనాలకు సంబంధించి నిమర్జనంకు వచ్చే మార్గం మరియు నిమర్జనం అనంతరం వాహనం తిరిగి వెళ్ళే మార్గాలకు సంబంధించి సంబంధిత అధికారులతో క్షేత్ర స్థాయిలో చర్చించారు. ఊరేగింపుకు ఉపయోగించే వాహనం మంచి పరిస్థితిలో (కండిషన్) లో ఉంచుకోవలసిన పూర్తి బాధ్యత నిర్వహకులదే అని ఎస్పీ అన్నారు.. ఆలాగే గణేష్ శోభయాత్ర సందర్భంగా ప్రధాన రోడ్డు మార్గాల్లో ఏలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన ముందుస్తు చర్యలపై జిల్లా ఎస్పీ అధికారులకు పలు సూచనలు సలహాలను అందజేసారు. ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఊరేగింపు,నిమజ్జన కార్యక్రమం క్షేమంగా నిర్వహించుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

పెదలకు గౌరవప్రదం ఆసరాపెన్షన్లు: మంత్రి పువ్వాడ

– వయో పరిమితి తగ్గించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 10 లక్షల మందికి అవకాశం

– దేశంలో ఎక్కడా లేని విధంగా ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, డయాలసిస్, దీర్ఘకాలిక రోగులకు కూడా పెన్షన్లు

– మానవత్వం ఉన్న మన ప్రభుత్వం. సంక్షేమ ప్రదాత సిఎం కెసిఆర్

– ఆసరా పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): పేదలకు గౌరవ ప్రదమైన జీవితాన్ని అందించేందుకే ఆసరా పెన్షన్లు ఇస్తున్నామని, సిఎం కెసిఆర్, చొరవతో 57 ఏండ్లకు వయో పరిమితి తగ్గించడంతో రాష్ట్ర వ్యాప్తంగా మరో 10 లక్షల మందికి కొత్తగా అవకాశం వచ్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

ఖమ్మం కార్పొరేషన్ లోని పలు డివిజన్ల వారికి పెన్షన్ ఆర్డర్స్ మరియు గుర్తింపు కార్డ్స్ ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లబ్దిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లడుతూ.. రాష్ట్రంలో వయసు పైబడి ఏ ఆసరా లేకుండా ఉండి, 57 ఏళ్లు పైబడిన వారికి ప్రభుత్వం పెన్షన్లు ఇస్తు వారికి గౌరవం కల్పిస్తుందన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, డయాలిసిస్ రోగులు, దీర్ఘకాలిక రోగులకు కూడా పెన్షన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం, సిఎం కెసిఆర్ తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని మంత్రి అన్నారు.

కేసీఆర్ సంక్షేమంలో పెద్ద మనసుతో పాటు మానవత్వం ఉన్న ప్రభుత్వం అని వివరించారు.

పేదలకు గౌరవ ప్రదంతోపాటు భద్రతతో కూడిన జీవితాన్ని ఇవ్వాలని సిఎం కేసీఆర్ భావించారన్నారు. అందుకే కేవలం 70 రూపాయలతో మొదలై 200 రూపాయల దగ్గర ఆగిన పెన్షన్లను.. 2016, 3016 రూపాయల వరకు పెంచారని చెప్పారు. ఇంత పెద్ద మొత్తం పెన్షన్ గా ఇస్తున్న రాష్ట్రాలు కూడా దేశంలో ఎక్కడ లేవేన్నారు. గత ఏడాది వరకు ఏడాదికి 12వేల కోట్లు ఖర్చు చేయగా, ఈ ఏడాదికి 2,500 కోట్ల బడ్జెట్‌ను భరిస్తూ ఇస్తున్నారన్నారు. పెన్షన్లలో 69శాతం మహిళలే ఉన్నారని, సామాజిక వర్గాల వారీగా చూస్తే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలే అధికంగా ఉన్నారని మంత్రి వివరించారు. దేశంలో పెన్షన్లు వృద్ధులకు, దివ్యాంగులకు మాత్రమే ఇస్తున్నారు. కానీ, మన రాష్ట్రంలో బీడీ కార్మికులకు, వితంతువులకు, హెచ్ఐవి, బోదకాలు బాధితులకు, తాజాగా డయాలిసిస్ పేషెంట్లకు కూడా పెన్షన్లు ఇస్తున్న మహానుభావుడు కెసిఆర్ అని కొనియాడారు. మనమంతా సీఎం కెసిఆర్ కి రుణపడి ఉండాలని, కెసిఆర్ నేతృత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని స్పష్టం చేశారు.సాగునీరు, పంటల పెట్టుబడులు, పంట రుణాలు, రుణ విముక్తి, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్స్ వంటి అనేక పథకాలను మంత్రి ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియాలోని వెంచర్ కాపిటలిస్ట్‌లతో సమావేశమైన కేంద్ర మంత్రి శ్రీపియూష్ గోయల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: కేంద్ర వాణిజ్య పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు,ఆహారం , ప్రజాపంపిణీ, టెక్స్‌టైల్స్ శాఖ యమంత్రి శ్రీ పియూష్ గోయల్ ఈరోజు శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియాలోని వెంచర్ కాపిటలిస్టులతో సమావేశమయ్యారు.

శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియాలోని వెంచర్ కాపిటలిస్ట్‌లతో అర్థవంతమైన సమావేశం జరిగింది. అద్భుతమైన భారత స్టార్టప్ వ్యవస్థలో మరింత లోతైన చర్చలకు, విస్తృత భాగస్వామ్యానికి వారిని ప్రోత్సహించడం జరిగిందని కేంద్ర మంత్రి తమ సమావేశం గురించి ఒక ట్వీట్ లో తెలిపారు. భారతదేశంలో ప్రాథమిక దశలోని స్టార్టప్‌లకు మెంటార్ షిప్ అందించేందుకు తద్వారా అవి విజయం సాధించి ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు సహాయపడేవిధంగా వారిని ఆయన ప్రోత్సహించారు.

"శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియాలోని వెంచర్ కాపిటలిస్టులతో అర్థవంతమైన సమావేశం జరగింది. భారతీయ అద్భుత స్టార్టప్ వ్యవస్థతో మరింత లోతైన, విస్తృత సంప్రదింపులు, భాగస్వామ్యానికి వారిని ప్రోత్సహించడం జరిగింది"

శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియాలోని భారతీయ ఇన్వెస్టర్లతో లంచ్ సమావేశంలో విస్తృత చర్చలు నిర్వహించాను ప్రాథమిక దశలోని భారతీయ స్టార్టప్‌లు మరింత ఉన్నత స్థాయికి చేరుకుని విజయం సాధించేందుకు మెంటార్‌షిప్ అందించే అంశం పరిశీలించాల్సిందిగా వారిని ప్రోత్సహించడం జరిగింది .

శ్రీ గోయల్ శాన్ ఫ్రాన్సిస్కోలో జెడ్ స్కేలర్ సిఇఒ శ్రీ జె చౌదురిని కూడా కలిశారు.

ఇండియా ప్రస్తుతం డిజిటల్ రంగంలో తన వృద్ధిని కొనసాగిస్తున్నందున దేశంలో సైబర్ సెక్యూరిటీని మరింత విస్తృతపరిచేందుకు , సురక్షితమైన, భద్రమైన డిజిటల్ ఇండియాను సాధించేందుకు మార్గాలపై చర్చించడం జరిగిందని మంత్రి ట్వీట్‌చేశారు.

ఇండియా డిజిటల్‌రంగంలో ముందుకు పోతున్నందున దేశంలో సైబర్ సెక్యూరిటీ ని మరింత విస్తృతపరచి సురక్షితమైన,భద్రమైన డిజిటల్ ఇండియాకు వీలుకల్పించడం జరుగుతుంది. --పియూష్ గోయల్ ,సెప్టెంబర్ 7,2022 శ్రీ పియూష్ గోయల్ సర్వీస్ నౌ సిఇఒ బిల్ మెక్ డెర్మాట్‌తో సమావేశమయ్యారు.

ఇండియా డిజిటల్ టెక్నాలజీ రంగంలో దూసుకుపోతున్నందున కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ సాఫ్ట్‌వేర్‌ను సర్వీస్ మార్కెట్‌గా శరవేగంతో పరివర్తన చెందిస్తున్నది. ఇది ఇండియాను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ఎదిగే క్రమాన్ని వేగవంతం చేస్తున్నదని కేంద్రమంత్రి పియూష్ గోయల్ ట్వీట్ చేశారు.

ఇండియా డిజిటల్ టెక్నాలజీ రంగంలో దూసుకుపోతున్నందున కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ సాఫ్ట్‌వేర్‌ను సర్వీస్ మార్కెట్‌గా శరవేగంతో పరివర్తన చెందిస్తున్నది. ఇది ఇండియాను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ఎదిగే క్రమాన్ని వేగవంతం చేస్తున్నది:

కేంద్రమంత్రి పియూష్ గోయల్ స్టాన్‌ఫోర్డ్ గ్రాడ్యుయేట్‌స్కూల్ ఆఫ్ బిజినెస్‌లోని విద్యార్థులు, ఫాకల్టీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. టిఐఇ సిలికాన్ వ్యాలీ , ఐఐటి స్టార్టప్లు, ఇండియన్ కమ్యూనిటీ సెంటర్ తో కలిసి కాన్సులేట్ ఏర్పాటు చేసిన ఇండియన్ కమ్యూనిటీ ఈవెంట్‌కు మంత్రి హాజరయ్యారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ శ్రీ పియూష్ గోయల్, బే ఏరియా , ఇండియా, ఇండియన్ బిజినెస్ ,స్టార్టప్‌లు ఆఫర్ చేసే సేవల విషయంలో ఎంతో ఆశాజనకంగా ఉందన్నారు. భారతదేశపు 1.3 బిలియన్ ప్రజలకు సంబంధించిన భారీ మార్కెట్ లో ఎన్నో అవకాశాలను వారు చూస్తున్నారు..

సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, టాలెంట్ యుటిలైజేషన్ (ఎస్.ఇ.టి.యు) పథకం గురించి , మెంటార్ షిప్ ను మెరుగుపరచడం గురించి ప్రభుత్వం తీసుకున్న పలు చర్యలను ఆయన వివరించారు. అలాగే స్టార్టప్ అడ్వయిజరీ కౌన్సిల్ ఆధ్వర్యంలో చేపట్టిన నైపుణ్యాల పెంపు, ఇతర పరివర్తనాత్మక చర్యలను వివరించారు. ద్వితీయ , తృతీయ శ్రేణి నగరాలలో మెంటార్‌షిప్ పై దృష్టిపెడుతున్న విషయాన్ని తెలిపారు.

సైబర్ సెక్యూరిటీ కంపెనీ జెడ్ స్కేలర్ సిఇఒతో తన సమావేశం గురించి మాట్లాడుతూ , మంత్రి, సైబర్ సెక్యూరిటీ రంగంలో సవాళ్లతో ప్రపంచం కొట్టుమిట్టాడుతున్నదని పియూష్ గోయల్ అన్నారు. భారతదేశపు సైబర్ భద్రతకు చేస్తున్న కృషి గురించి ఆయన వివరించారు. బే ఏరియాలోని సైబర్ సెక్యూరిటీ సంస్థలతో భాగస్వామ్యం ఈ దిశగా సత్వర విజయానికి వీలుకల్పిస్తుందన్నారు..

సెమీ కండక్టర్ పాలసీ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ పియూష్ గోయల్, కొద్ది నెలల క్రితమే ఇండియా సెమీ కండక్టర్ విధానాన్ని తీసుకువచ్చిందని చెప్పారు. దీనికింద కంపెనీలకు ఉదారంగా ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు తెలిపారు. అందువల్ల ఇండియాలో ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావలసిందిగా పిలుపునిచ్చారు. సెమీ కండక్టర్ చెయిన్ కింద దేశంలో సరైన వాతావరణం ఉందన్నారు. తాము ఎన్నో కంపెనీలతో చర్చలు జరిపామన్నారు. వీరిలో చాలామంది భారతదేశంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు.దేశీయంగా సెమీ కండక్టర్ పరిశ్రమ ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు.

మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీ గోయల్ భారతీయ ప్రొడక్టుల అవసరం గురించి ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోగ్రాం (ఒడిఒపి) కార్యక్రమం కింద భారతీయ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సి ఉందన్నారు.

ప్రభుత్వం మెంటార్‌షిప్‌ను మెరుగుపరిచేందుకు తీసుకున్న చర్యలను మంత్రి వివరించారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ , టాలెంట్ యుటిలైజేషన్ (ఎస్ ఇ టి యు) పథకం, పరివర్తనాత్మకత, నైపుణ్యాల పెంపు నకు తీసుకున్న చర్యలను వివరించారు. స్టార్టప్ అడ్వయిజరీ కౌన్సిల్ కింద ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలలో మెంటార్‌షిప్‌పై దృష్టిపెట్టడం జరుగుతోందన్నారు.

పాకేజింగ్ ఒడిఒపి ప్రొడక్టులను మెరుగుపరిచే చర్యలను మంత్రి ప్రస్తావించారు. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ ఐడి) , నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫాషన్ టెక్నాలజీ (ఎన్ ఐ ఎఫ్.టి) తదితర సంస్థలను పాకేజింగ్ ను మెరుగుపరిచేందుకు వారి సేవలను వినియోగించుకోవడం జరుగుతుంది. ఒడిఒపి తయారీదారులను ఉచితంగా జిఇఎం లో ఉంచడం జరుగుతుంది. ప్రభుత్వ సంస్థలు సహకార సంఘాలు, ఒడిఒపి ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఒడిఒపి, ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఒఎన్‌డిసి) అనుసంధానం అవకాశాలపై మంత్రిమాట్లాడారు. ఒఎన్‌డిసి, కొనుగోలుదారు, అమ్మకం దారు వ్యవస్థను ప్రజాస్వామీకరిస్తుందన్నారు.

త్వరలో ఒకటి లేదా రెండు నగరాల్లో ఒఎన్‌డిసి ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఒఎన్ డిసి ప్రజలకు మంచి ఆఫర్‌గా ఉండేలా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

నీట్ ఫలితాలలో అల్ఫోర్స్ హవా

కరీంనగర్, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): గురువారం ప్రకటించబడిన నీట్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో అద్భుత మార్కులు సాధించినట్టు అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి .గురువారం కరీంనగర్ పట్టణంలోని నీట్ అకాడమీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలిపారు .నీట్ ఫలితాల్లో దోమల అనుష్క 650 మార్కులతో అగ్రస్థానంలో నిలువగా యమ్ . రుషిధర్ 614 మార్కులు , మహమ్మద్ హజ్జా అసద్ 571 మార్కులు , జి.అక్షర 563 , ఆర్.నిఖిల 552 , టి . శ్రీఅక్షిత 548 , టి . శ్రీవాణి 545 , దిల్షాదిమెహ జాబిన్ 541 , ఎన్.మెర్లినోజ్యోతి 537 , కె.వర్ష 536 , యమ్.జ్ఞానద 532 , ఎస్.శివాత్మిక 529 , సయ్యద్ అలీ యమిన్ 523 , వి . రమ్మీత 523 , సి.హెచ్ . సాత్విక 520 , మదీహావాసి 515 , యుస్రాఫాతీమా 508 , జి.సాత్విక 503 , హెచ్ . అపూర్వ 499 , బి . సహస్ర 499. బి . వైష్ణవి 496 , యమ్ . ధిక్షితప్రియా 489 , అర్.ప్రవంతి 483 మార్కులు సాధించారు . వీరితో పాటు సుమారుగా 50 మంది విద్యార్థులకు యమ్.బి.బి.ఎస్ సీటు సాధించే మార్కులు తెచ్చుకోవడం అల్ఫోర్స్ ప్రత్యేకత అని అన్నారు 500 మరియు ఆపై మార్కులు 18 మంది విద్యార్థులు 400 మరియు ఆపై మార్కులు 52 మంది విద్యార్థులు సాధించడం విశేషమని. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన , నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల అకుంటిత దీక్ష పట్టుదల మరియు కృషి వల్ల అల్ఫోర్స్ నీట్ -2022 లో ఇంతటి ఘన విజయం సాధించ రనిఅన్నారు . ఐ.పి.ఇ లో 468 మార్కులతో

రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలవడంతో పాటు ఐ.ఐ.టి (మేన్) లో 400 మంది అపై విద్యార్థులు అద్భుత మార్కులతో ఐ.ఐ.టి (అడ్వాన్స్) కి అర్హత సాధించారు . ఎమ్ . సె.ట్- 2022 లో అనేక మంది విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు నీట్ -2022 లో అద్భుత మార్కులు సాధించిన మా అల్ఫోర్స్ ఆణిముత్యాలను మరియు వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా మన స్ఫూర్తిగా అభినందిస్తున్నాను .అలాగే ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక మరియు అధ్యాపక బృందానికి నరేందర్ రెడ్డి

కేరళ మోడల్ స్కూల్‌లో ఘనంగా ఓనమ్ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్స్ లో గురువారం రోజున పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి 'ఓనమ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓనమ్ పండుగను పురస్కరించుకుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల రంగోళిని తయారు చేసి, మోహినీయట్టం,భరతనాట్యం, ఒప్పన నృత్యాలు చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళా రూపాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఓనమ్ పండుగ కేరళ కు చెందిన పండుగ అని, ఈ పండుగను కేరళ లో భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరుపుకుంటామని అన్నారు. ఈ పండుగ కులమతాలకు అతీతంగా జరుపుకుంటామని, భిన్నత్వంలో ఏకత్వానికి గుర్తుగా, ఏకతా భావాన్ని కలిగిస్తుందని అన్నారు. పురాణాల ప్రకారం. మహారాజు మహాబలి తన ప్రజలను చూడటానికి వస్తాడని ప్రజల నమ్మకం. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం ,విద్యార్థులు ,తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా ములుగు ఏ ఎస్ పి సుధీర్ కెనాన్ రేపు జరగబోయే వినాయక నిమజ్జన కార్యక్రమం పరిశీలన తోపుకుంట చెరువులో నిమజ్జనం చేస్తారు కాబట్టి ఏ ఎస్పీ సిఐ గారు బండారు హరినాథం ఈవో గారు పరిశీలించడం జరిగింది.

కులమతాలను ప్రోత్సహిస్తున్న బిజెపి

- రాహుల్ గాంధీ పాదయాత్రకు మద్దతు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): దేశంలో బిజెపి ప్రభుత్వం కుల మతాలను ప్రోత్సహిస్తుదని. మత రాజకీయాలను పారద్రోలటానికే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో పాద యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టారని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రకు మద్దతుగా ఆది శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చందుర్తి మండలం మూడపల్లి గ్రామం నుండి వేములవాడ మండలం తిప్పాపూర్ గ్రామం వరకు పాదయాత్ర గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రజలందరినీ ఏకం చేయుటకు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేపట్టారన్నారు. బిజెపి ప్రభుత్వం కులమతాలను ప్రోత్సహిస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం బడా వ్యాపారుల ను దగ్గర పెట్టుకొని పరిపాలనను కొనసాగిస్తుదన్నారు. మూడు వేల ఐదు వందల కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం డీజిల్. పెట్రోల్.వంటగ్యాస్ ధరలు పెంచి సామాన్యుని మోసం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పా షా , వేములవాడ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి , నాయకులు పులి సత్యం గౌడ్. ముస్కు ముకుంద రెడ్డి. ముస్కు పద్మా మల్లారెడ్డి. నేతికుంట జలపతి. గొట్టె ప్రభాకర్ తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు,

ఆహ్వానం

అతిథులకు.... ప్రతినిధులకు...

స్వాగతం... సుస్వాగతం.

ప్రియమైన రచయితల సాహిత్య సంక్షేమ సంఘం
రిజిస్టర్ నెం. 282/2019
నిర్వహణలో
జాతీయస్థాయి
సాహిత్య సంబరాలు
9,10,11 SEPTEMBER 2022
సింహాచలం, విశాఖపట్నం

తేది : సెప్టెంబర్ 9,10,11 (శుక్ర, శని, ఆదివారాలు)
వేదిక : శ్రీస్వామి కళ్యాణ మండపం, ప్రియాగార్డెన్స్, సింహాచలం, విశాఖపట్నం.

విశాఖ ప్రియమైన రచయితల సాహిత్య సంక్షేమ సంఘం
(రిజిస్టర్డ్ నెం: 282/2019)
డోర్ నెం: 7-50, శ్రీసాయి నిలయం,
సింహాచలం, విశాఖపట్నం-530028
సెల్ నెం: 9951171696,7989725052

మూడో రోజు కార్యక్రమాలు

తేది11-09-2022 ఉదయం గం 9-30 నుండి గం 1
ప్రాచీన సాహిత్యం- ఆధునిక సాహిత్యం -తీరుతెన్నులు
పుస్తకావిష్కరణలు

సభాధ్యక్షులు : గౌ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, వైస్ -చాన్సలర్, ఆంధ్రయూనివర్సిటీ
విశిష్ట అతిథి : గౌ శ్రీగుడివాడ అనుర్నాధ్ గారు (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారీపరిశ్రమలు మరియూ శాంకేతిక శాఖామాత్యులు)
మంచి కథ (కథల సంకలనం) ఆవిష్కరణ
ముఖ్య అతిథి : శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి వైస్ పర్సన్, ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియూ సంస్కృత అకాడమి
సాఫ్ట్ లైఫ్ పుస్తకావిష్కరణ
సాఫ్ట్ లైఫ్ రచయిత్రి : ఆచార్య అయ్యగారి సీతారత్నం తెలుగు ప్రొఫెసర్, ఆంధ్రాయూనివర్సిటీ
సమీక్షకులు (మంచి కథ): పోతుబలి వెంకట రమణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాలలు
సమీక్షకులు (సాఫ్ట్ లైఫ్) : ఆచార్య పి. కె. జయలక్ష్మి, అధ్యక్షులు, ద్వితీయ భాషా విభాగం సెయింట్ జోసఫ్ మహిళా కళాశాల.
విరామం

తేది 11-09-2022 మధ్యాహ్నం గం 2-30 నుండి
ప్రతినిధుల సత్కార సభ

అధ్యక్షులు : గంట్ల శ్రీనుబాబు, ట్రస్ట్ బోర్డు మెంబర్,
ముఖ్య అతిథి : శ్రీ జియ్యాన శ్రీధర్, డెప్యూటీ మేయర్, విశాఖ నగర పాలక
ప్రత్యేక అతిథులు : శ్రీమతి గునాన నిర్మల, సి.ఎ.ఓ., వి.ఎమ్.ఆర్.డి.ఏ
శ్రీ ప్రసన్న కుమార్, ప్రముఖ సినీ నటులు
ప్రియ అతిథులు : శ్రీబెహరా భాస్కరరావు, కార్పొరేటర్
శ్రీపెసిని వరహానరసింహం కార్పొరేటర్
శ్రీకర్రి అప్పలస్వామి
అధ్యక్షుడు అడవివరం కో-ఆప్.క్రెడిట్ సొసైటి

గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన వైరా ఎమ్మెల్యే

గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పిటిసి, ఎంపీపీ

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో ఎన్ వైసీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన భారీ వినాయక విగ్రహానికి వేములవాడ జడ్పిటిసి మ్యకల రవి ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా జడ్పిటిసి , ఎంపీపీ మాట్లాడుతూ ఎన్ వైసీ యూత్ సభ్యులు ప్రతి సంవత్సరం భారీ విగ్రహాన్ని ప్రతిష్టించడమే కాకుండా కుంకుమ పూజలు అన్నదానాలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో ఆ గణనాధున్ని వైభవంగా నిమర్జనం చేయడం జరుగుతుందని ,. అంతే కాకుండా ఎన్ వై సీ యూత్ సభ్యుల్లో మైనార్టీ సోదరులు యువకులు ఉండడం వీరి ప్రత్యేకత అని తెలియజేస్తూ యూత్ సభ్యుల్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండపల్లి వెంకటరమణారావు, ఉప సర్పంచ్ కర్రె శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ చీట్ల శ్రీనివాస్, తెరాసా గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్, డీలర్ మునీందర్ రెడ్డి, దొంతుల నరసింహారెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు .

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ బోయిని అన్నదాతగా వ్యవహరించిన భద్రయ్య గారు

ములుగు , సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామానుజ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . దీనికి శ్రీ బోయిని భద్రయ్య గారు అన్నదాత గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాపురం ఎంపీపీ బుర రజిత సమ్మయ్య , మండల అధికారులు ఎమ్మార్వో, ఎస్సై, ఎంపీడీవో విచ్చేసి వినాయకుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఉత్సవ కమిటీని అభినందించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి , టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ మునిగంటి నరేంద్ర చారి, వార్డు సభ్యులు సతీష్, అనిల్, కమిటీ సభ్యులు పూజారి సురేష్, పూజారి విజయ్, పూజారి రాజు, నాగుల సత్యనారాయణ, వెల్దండి శ్రీనివాస్, బత్తుల రాజు, మేకల ప్రశాంత్, కట్ల రవి, బోయిని రాజు, జేరిపోతుల రాజు , వాసం పెళ్లి రమేష్, బొద్దుల రఘు , తడక రాజు, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

కర్నూలులో గణేష్ నిమజ్జనోత్సం ప్రారంభం

అమరావతి, సెప్టెంబర్ 8: గణేష్ నిమజ్జన మహోత్సవ సందర్భంగా కర్నూల్ నగర తొలి విగ్రహం రాంబోట్ల స్వామి గుడి దగ్గర.. స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూజలు నిర్వహించి నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, మేయర్ బివై రామయ్య, ఎంపీ సంజీవ కుమార్, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్ ఖాన్, కమిషనర్ భార్గవ్ తేజ లు ప్రారంభించారు. కర్నూలు నగరంలో వినాయక చవితి 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా సాగాయి. కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగను జరుపుకున్నారు. నగరంలో గణనాథులు నిమజ్జనానికి కదిలాయి. గత రెండేళ్లుగా కరోనా కారణంగా గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఎవరూ సరిగ్గా జరుపుకోలేకపోయారు. అందుకే ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించిన గణేష్ నిమజ్జనం మహోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కర్నూలు నగరంలో 2500 వరకు విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రతి వాడలో ఉన్నటువంటి విగ్రహాలకు ఐడీ నెంబర్ ను కేటాయించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న విగ్రహాల సంఖ్యను బట్టి భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

కర్నూలు నగరంలో ఉదయం 9 గంటలకు రాంబట్ల దేవాలయం నుంచి వినాయక నిమజ్జన యాత్ర ప్రారంభమైంది. చాలా ఏళ్లుగా వస్తున్న ఆచార, సాంప్రదాయాల ప్రకారం మొదటగా ఆ వినాయకుడిని నిమజ్జనం చేశాకే.. మిగతా విగ్రహాలకు నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తారు. మొదటగా ఆ విఘ్నేశ్వరుడు పూజలు అందుకున్నాకే.. రాంబట్ల దేవాలయ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిమజ్జనానికి బయల్దేరారు. తర్వాత కర్నూల్ లో ఉన్నటువంటి అన్ని వినాయకులు నాలుగు దిక్కుల నుండి నిమజ్జన ఘాటుకు తరలివచ్చాయి. ముఖ్యంగా పాత బస్టాండ్, ఆర్ఎస్ రోడ్డు, కొత్త బస్టాండ్, బిర్లాగేట్, సంధ్యాల చెక్ పోస్ట్, గుత్తి పెట్రోల్ బంక్ నుండి రూట్ మ్యాప్ ద్వారా నిమజ్జనానికి గణనాథులు తరలి వచ్చారు. పోలీసు సూచనలు పాటిస్తూ వినాయక నిమజ్జనం ర్యాలీ కొనసాగింది. ఊరేగింపులో డీజే సౌండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్న విగ్రహ కమిటీ సభ్యులు వారి గణేష్ విగ్రహం వద్ద ఎలాంటి ఘటనలు జరగకుండా బాధ్యత తీసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు, పోలీసులకు సహకరించి ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ప్రజలు సహకరిస్తూ వచ్చారు.

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం లోని తుమ్మలపల్లి గ్రామంలో పాత బొడ్రాయి సెంటర్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంకి ముఖ్య అతిథిగా వైరా శాసన సభ్యులు లావుడియా రాములు నాయక్ హాజరై అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నదానమే చాలా గొప్పది అని ఇట్లాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న యూత్ కమిటీ సభ్యులను అభినందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మీకు ఏ సమస్య వచ్చినా అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల ఎస్సై యాయతి రాజు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మ రోశయ్య, కోసూరి శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, పోట్లపల్లి శేషగిరిరావు, దొండపునేని రామారావు, తాళ్ళూరి చిన్నపుల్లయ్య, ఏలూరి శ్రీను, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పరికపల్లి శ్రీనివాసరావు, సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, ఎంపీటీసీల సంగం మండల కన్వీనర్ బురా ప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అద్దంకి చిరంజీవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడ్ సురేష్, ఎంపీటీసీ సభ్యులు గుడ్ల కోటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వడిత్యరంగా నాయకులు ,రామిశెట్టి రాంబాబు, ఇన్రం సైదులు, ఆశీర్వాదం, సురభి వెంకటప్పయ్య, చల్లగుండ్ల సురేష్, దరవత్ బాబులాల్, షైక జాన్ పాషా(గన్ను), షైక్ దాదా సాహెబ్, కొనకంచి మోషే, తాటిపల్లి సుధీర్, యాస సత్యనారాయణ, గడల నరేంద్ర, మిట్టపల్లి శ్రీను, లకవత్ దేవేందర్, తేజవత్ మదన్, స్థానిక సర్పంచ్ కమతాల రేణుక, గ్రామ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బండారు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దీపకళా ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి పూజలో పాలుగొన్న యువ నాయకుడు మూత జై సింహా, ఎస్.టి.అశోక్, ఎస్.టి. ప్రేమ్

గణపతి నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు పూర్తి.. డీజేలు నిషేధం అన్న పోలీసులు

కరీంనగర్, సెప్టెంబర్ 8:గణపతి నిమజ్జనోత్సవం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పెద్దపల్లి డీసీపీ రూపేష్ పేర్కొన్నారు. గురువారం నిమజ్జనోత్సవం నిర్వహించే మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం శోభాయాత్ర జరిగే ప్రాంతాలను పరిశీలించి కూడళ్ల వద్ద బందోబస్తు కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనం కోసం భారీ క్రేన్ ఏర్పాటు చేస్తున్నామని, ఉత్సవ కమిటీలు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు జరుపుకోవాలన్నారు.

డీజేలు పెట్టేందుకు అనుమతి లేదని, ఊరేగింపు పై పూర్తిస్థాయి నిఘా ఉంటుందన్నారు డీసీపీ రూపేశ్. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏసీపీ సారంగపాణి, సీఐలు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం లను నియమించాలని మౌలిక వసతులు కల్పించాలని (AISF) ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కమిటీ డిమాండ్

ములుగు , సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం లను నియమించాలని మౌలిక వసతులు కల్పించాలని నెలకు మూడుసార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలు తప్పనిసరిహాస్టల్ విద్యార్థులకుమెడికల్ క్యాంపు లేక విద్యార్థులబాగోగులు చూసుకునే పరిస్థితి లేదు కాబట్టి వెంటనే విద్యార్థులకు న్యాయం చేసి ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలను నియమించాలని మౌలిక వసతులు కల్పించాలని నెలకు మూడుసార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలు తప్పనిసరిహాస్టల్ విద్యార్థులకుమెడికల్ క్యాంపు లేక విద్యార్థులబాగోగులు చూసుకునే పరిస్థితి లేదు కాబట్టి వెంటనే విద్యార్థులకు న్యాయం చేసి ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం లను నియమించాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యా ,వైద్యం అందించాలని లేనియెడల ఏఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తునధర్నాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు ఈ సమావేశంలో.దేవరాజ్, రాజకుమార్,యాదగిరి,ప్రవీణ్,నరేష్, వేణు, కుమార్ తదితరులు పాల్గొన్నారు

ములుగు జిల్లా లక్ష్మీదేవిపేట మండల డిమాండ్ న్యాయమైనది: మున్సిపల్ కమిషనర్ (VRS) భూక్య దేవ్ సింగ్

47 వ రోజు మండల సాధన సమితి రిలే నిరాహారదీక్షకి మద్దతు

ప్రస్తుతం జరిగే అసెంబ్లీలో నూతన మండలాల ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలి

ములుగు , సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): లక్ష్మీదేవిపేట చుట్టూ ప్రక్కల గ్రామాలను కలుపుకుని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గత 47 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షలకి మున్సిపల్ కమిషనర్(విఆర్ఎస్) భూక్య దేవ్ సింగ్ హాజరై మరోసారి మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా దేవ్ సింగ్ మాట్లాడుతూ..లక్ష్మీదేవిపేట మండల ఏర్పాటు న్యాయమైన డిమాండ్ అని అన్నారు.

ఈ గ్రామం మండలంగా ఏర్పడితే చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలందరికీ పరిపాలనా పరంగా సౌలభ్యంగా ఉంటుందని అన్నారు.

పెద్దాపూర్,గుర్రంపేట గ్రామ ప్రజలు వెంకటాపూర్ మండల కేంద్రానికి వెళ్ళడానికి వాహన పరంగా,సమయం పరంగా,దూరం అవుతుందని,చిన్న జిల్లాల మాదిరిగా చిన్న మండలాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రస్తుతం జరిగే అసెంబ్లీలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన మండలాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ రిలే నిరాహారదీక్షలో గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి, మండల సాధన సమితి నాయకులు తండ రమేష్, అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్,గట్టు శ్రీనివాస్,వీరగాని సాంబయ్య,పత్తిరి దశరథం,అంతగిరి రాజు,సాధ శంకర్,జిముడ రాజు, పెరుమాండ్ల వున్నం,వెంగళి రమేష్,రవి,సదయ్య,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు రెడీ అవుతున్న ఆలయాలు.. ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

అమరావతి, సెప్టెంబర్ 8: ఏపీలోని ప్రముఖ ఆలయాలు దసరా మహోత్సవాలకు సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దసరా మహోత్సవాలకు శ్రీశైలం మల్లన ఆలయం రెడీ అవుతోంది. సెప్టెంబర్ 26 నుంచి శ్రీశైలం ఆలయ దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నట్టుగా ఈవో లవన్న తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సవదుర్గ అలంకారంలో భ్రమరాంబదేవి అమ్మవారు దర్శనమిస్తారన్నారు. ఆలయంలో ఈనెల 26 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు దసరా మహోత్సవాలు జరుగుతాయి. స్వామి అమ్మవార్లకు వాహన సేవలపై గ్రామోత్సవం నిర్వహిస్తామని ఈవో తెలిపారు.

ఇక.. బెజవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు దసరా ఉత్సవాలను నిర్వహించేందుకు ఆలయ వైదిక కమిటీ నిర్ణయించింది. అమ్మవారి అలంకారాలకు సంబంధించి అధికారులు మాట్లాడారు. దసరా ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ధీల్లీ రావు అన్నారు.

భక్తులకు ఆన్ లైన్ ద్వారా టిక్కెట్లు జారీ చేయడం, క్యూ లైన్ల ఏర్పాటు, విద్యుత్ దీపాల అలంకరణ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి విషయాలపై దృష్టి పెట్టాలని ఇప్పటికే కలెక్టర్ ఆదేశించారు. ఉచిత అన్నదానం, ప్రసాదంతోపాటు అవసరమైన ప్రసాదాల కౌంటర్లను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇంద్రకీలాద్రిపై.. భక్తులకు చేస్తున్న ఏర్పాట్లపై.. ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు.

దసరా ఉత్సవాల కోసం వచ్చే భక్తుల కోసం.. కొండపైన దిగువన సూచక బోర్డులను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీస్, రెవెన్యూ , మున్సిపల్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక , ఇరిగేషన్, మత్స్య ,ఆర్అండ్ బీ, పీడబ్ల్యూడీ సమాచార పౌర సంబంధాలు అధికారుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమన్వయ కమిటీ సమావేశం త్వరలో ఉంటుందని.. కలెక్టర్ అన్నారు.

బెజవాడ దసరా ఉత్సవాలకు ఎక్కడెక్కడి నుంచో తెలుగు ప్రజలు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తారు. ఈ ఏడాది పది రోజుల పాటు దసరా ఉత్సవాలను జరుగుతాయి. తిథుల్లో వచ్చిన హెచ్చుతగ్గులు కారణంగా ఈ సారి పది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా.. అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఘాట్ రోడ్ మీద కొండరాళ్లు దొర్లిపడకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

బీజేపీ లీడర్‌లా వ్యవహరిస్తున్న గవర్నర్.. మంత్రి సత్యవతి సీరియస్ కామెంట్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 8: తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తీరు బీజేపీ లీడర్‌లా ఉందని, ఆమె ఓ గవర్నర్‌లా కాకుండా రాజకీయ నాయకురాలిలా వ్యవహరిస్తున్నరని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గవర్నర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి సత్యవతి రాథోడ్ కౌంటరిచ్చారు. ఎవరికి ఎవరు దూరమయ్యారో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తనకు తానే ప్రశ్నించుకోవాలన్నారు సత్యవతి. ఈ ప్రశ్నలన్నీ గవర్నరే వేసుకోవాలన్నారు. స్థాయి మరిచిపోయి ఆమె కొన్ని కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు మంత్రి సత్యతవి. గతంలో ఉన్న గవర్నర్లతో రాని సమస్య ఇప్పటి గవర్నర్ కే ఎందుకు వస్తోందన్నది ఆమె సమీక్షించుకోవాలన్నారు. గవర్నర్ పరిధి ఏంటో తెలుసుకుని వ్యవహరిస్తే అందరికీ మంచి జరుగుతుందన్నారు సత్యవతి

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-CUM-XII ADDL. CHIEF JUDGE: C.C.C. AT SECUNDERABAD
O.P. NO.1 OF 2022

Between:
M. Shankar @ N. Shankar .....Petitioner
And
B. Praveen Kumar & others ..Respondents

To
R-2. Suruguri Alwal Reddy S/o. Malla Reddy
Aged about: Major
Occ: Business (Owner of Crime Vehicle)
R/o. H.No.7-206. Gollagudem Village, Narayanapur Mandal Nalgonda Dist., T.S-508253

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.2) for compensation of Rs. 2,00,000/- and the sa me is posted for your appearance on **20-09-2022.**

You are advised to appear on **20-09-2022** at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)

M/s. BANDI KALAVATHI REDDY (TS/1917/2012) GODUGU KRISHNA Advocates.
H.No.3-12-126/1/405, P.S. Residency, P.S.Colony Ramanthapur, Amberpet Hyderabad-13.
Cell No: 7675975689 9959858035

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-CUM-XII ADDL. CHIEF JUDGE: C.C.C. AT SECUNDERABAD
O.P. NO.194 OF 2022

Between:
Gangarapu Chandraiah & Another .....Petitioners
And
Ghousuddin Mohd & others ..Respondents

To
R-2. Polishetty Santhosh Kumar, S/o. Ramalingaiah, (Owner of Crime Vehicle)
Aged about: Major,
Occ: Business,
R/o. H.No.4-71/1, Kothwalguda, Shamshabad, R.R.Dist., T.S.-501218.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.2) for compensation of Rs. 6,00,000/- and the sa me is posted for your appearance on **21-09-2022.**

You are advised to appear on **21-09-2022** at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)

M/s. BANDI KALAVATHI REDDY (TS/1917/2012) GODUGU KRISHNA Advocates.
H.No.12-11-1556/AB, Flat No. 001, Harika Enclave, Boudha Nagar, Warasiguda, Secunderabad-61.
Cell No: 7675975689 9959858035

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-CUM-I ADDL. CHIEF JUDGE: C.C.C. AT SECUNDERABAD
O.P. NO. 520 OF 2020

Between:
Smt. Koninti Suvarna & Others .....Petitioners
And
Mr. Shaik Shoukat & Others ..Respondents

To
R-1. Mr. Shaik Shoukat S/o. Shaik Ismail
Aged about: Major,
Occ: Lorry Driver (Driver of the Crime Vehicle)
H.No.1-4-84, Indiranagar Tandur, Vikarabad District, Telangana-501141.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs. 25,00,000/- and the sa me is posted for your appearance on **19-09-2022.**

You are advised to appear on **19-09-2022** at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)

M/s.EMMADI SRINIVAS REDDY BANDI KALAVATHI GODUGU KRISHNA Advocates.
H.No.12-11-1556/AB, Flat No. 001, Harika Enclave, Boudha Nagar, Warasiguda, Secunderabad-61.
Cell No: 9676301324 7675975689

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.